# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శుక్రవారం 24 జనవరి 2025

Digital Edition




## తెలంగాణలో వచ్చే నెల నుంచి పెరగనున్న ఎండ తీవ్రత

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఫిబ్రవరి నెల నుంచి ఎండలు మండిపోతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతానికి రాష్ట్రంలో రాగల మూడు, నాలుగు రోజుల పాటు పొగమంచు ప్రభావం అధికంగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు.తూర్పు, ఈశాన్య జిల్లాలతో పాటు హైదరాబాద్ పరిసర జిల్లాల్లో పొగమంచు కురుస్తుందని వాతావరణ శాఖ సంచాలకురాలు వెల్లడించారు. తూర్పు, ఆగ్నేయ గాలుల వల్ల పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వివరించారు.ఇక, ఫిబ్రవరి 15 వరకు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని నాగరత్న చెప్పారు. ఒక్కొక్కప్పుడు చల్లగాలులు, మరొక్కప్పుడు వేడిగాలులు వీస్తాయని, ఫిబ్రవరి 15 తర్వాత వేడి తీవ్రత పెరుగుతుందంటున్న వాతావరణ శాఖ సంచాలకులు డాక్టర్ నాగరత్న ఓ మీడియా ఛానల్ తో మాట్లాడుతూ వెల్లడించారు.

## అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసింది అందుకే

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని సంధ్య థియేటర్ లో పుష్ప2 బెనిఫిట్ షో వేశారు. ఈ సినిమా చూసేందుకు హీరో అల్లు అర్జున్ కూడా వచ్చారు.అసెంబ్లీలో దీనిపై రేవంత్ మాట్లాడారు. ఆసుపత్రిలో ఉన్న బాలుడిని పరామర్శించేందుకు సినీ పరిశ్రమ నుంచి ఒక్క పురుగు కూడా వెళ్లలేదని, మానవత్వం అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. ఆరోజు నుంచి కొత్త సినిమాలకు తెలంగాణలో బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపును రద్దు చేశారు. తర్వాత పరిశ్రమ పెద్దలంతా



ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. తాజాగా సీఎం రేవంత్ దావోస్ లో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే పనిలో ఉన్నారు. అక్కడ జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అధికారులతో కలిసి పాల్గొంటూ కంపెనీలతో కొన్ని ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆంగ్ల మీడియా అల్లు అర్జున్ అరెస్ట్ పై రేవంత్ రెడ్డిని ప్రశ్నించింది. దానికి ఆయన బదులిచ్చారు. అర్జున్ సంధ్య థియేటర్ కు వస్తారని, అందుకు అనుమతి కావాలంటూ సంఘటన జరగానికి రెండురోజుల ముందే పోలీసులను సంప్రదించగా వారు అనుమతిచ్చేందుకు నిరాకరించారు. పోలీసులు వద్దని చెప్పినప్పటికీ వినకుండా అల్లు అర్జున్ థియేటర్ కు వచ్చారు. ఆయన రావడంతో అభిమానులు కూడా భారీ సంఖ్యలో రావడం.. బన్నీ సెక్యూరిటీ సిబ్బంది వారిని తోసేయడం.. అది తొక్కిసలాటకు దారితీయడం జరిగింది. ఘటనలో ఒక మహిళ మృతిచెందింది. ఒక మనిషి మరణించడంలో ఆయన ప్రమేయం ప్రత్యక్షంగా లేకపోవచ్చుకానీ, ఆమె చనిపోతే 12 రోజుల వరకు ఎవరూ ఆ కుటుంబాన్ని పట్టించుకోలేదు. ఈ విషయం చట్టం తన పని తాను చేసుకుపోయింది అని రేవంత్ రెడ్డి చెప్పారు.

## విప్రో హైదరాబాదులో విస్తరణ..

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచవ్యాప్తంగా టెక్, బ్యాంకింగ్, ఎన్బీఎఫ్సీ కంపెనీలకు ప్రస్తుతం బెస్ట్ డెస్టినేషన్ కింద భారతదేశంలోని హైదరాబాద్ కొనసాగుతోంది.అనేక జీసీసీలు కూడా తమ కెపాసిటీ సెంటర్లను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణను ఉత్తమ ఎంపికల్లో ఒకటిగా ఇప్పటికే కొనసాగిస్తున్నాయి. ఈ సమయంలో భారతీయ టాప్ టెక్ కంపెనీలు కూడా దీనిని లెవరేజ్ చేసుకునేందుకు విస్తరణ బాట పడుతున్నాయి.అవును రెండు రోజుల కింద టాప్ టెక్ కంపెనీల్లో ఒకటిగా ఉన్న హెచ్సీఎల్ టెక్నాలజీస్ ప్రతినిధులు దావోస్ వేదికగా హైదరాబాదులో తమ కార్యకలాపాలను రానున్న నెలలో విస్తరించటం ద్వారా కొత్తగా 5000 ఉద్యోగాల కల్పన జరగనుందని ప్రకటించారు. దీనిని మరచిపోకమునుపే తాజాగా విప్రో కూడా శుభవార్త చెప్పింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని టెక్కీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## లోకేశ్ ప్రస్థానంపై చంద్రబాబు మనసులోని మాట

ప్రజా గొంతుక డెస్క్ లోకేశ్ భవిష్యత్తుపై చంద్రబాబు తన మనసులోని మాటను బయటపెట్టేశారు. దావోస్ వేదికగా బుధవారం పలు మీడియా సంస్థలతో మాట్లాడిన చంద్రబాబు%ా% లోకేశ్ ఫ్యూచర్ పై పదే పదే ప్రశ్నలు రావడంతో తన అంతరంగాన్ని ఆవిష్కరించేశారు.వాస్తవానికి లోకేశ్ వ్యాపార రంగంలో స్థిర పడతారని తాను బావించానని చంద్రబాబు అన్నారు. వ్యాపార రంగం అయితేనే లోకేశ్ కు సులభంగా ఉంటుందని కూడా తాను బావించానని తెలిపారు. అయితే తన మాదిరే ప్రజా సేవ చేస్తానంటూ లోకేశ్ చెప్పారన్నారు. లోకేశ్ ఆలోచనలను తాను గౌరవించానని చంద్రబాబు తెలిపారు. దీంతో తన మాదిరే లోకేశ్ కూడా రాజకీయాల్లోకి వచ్చారన్నారు. అయితే ఇందులో వారసత్వం అంటూ ఏమీ లేదని ఆయన తేల్చి పారేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఓ కీలక అంశాన్ని ప్రస్తావించారు. ఏ రంగంలో అయినా అవకాశాలు వస్తుంటాయని%ా% వాటిని అందిపుచ్చుకున్న వారే ఆయా రంగాల్లో నిలదొక్కుకుంటారని, అంతిమంగా విజేతలుగా నిలుస్తారని తెలిపారు.ఇక తన ఫ్యూచర్ ప్లాన్లపైనా చంద్రబాబు ఓపెన్ అప్ అయిపోయారు. తానేదో జాతీయ రాజకీయాల్లోకి వెళ్లాలని అనుకోవడం లేదని ఆయన తెలిపారు. లోకేశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఎదుగుతున్నతరుణంలో మీరు జాతీయ రాజకీయాల్లోకి వెళతారా? అంటూ మీడియా ప్రశ్నించగా%ా% నేషనల్ పాలిటిక్స్ లోకి వెళ్లి సెంట్రల్ మినిస్టర్ కావాలన్న ఆలోచన తనకు లేదని కూడా చంద్రబాబు చెప్పారు. ఇక దేశానికి హ్యాట్రిక్ పీఎంగా పదవి చేపట్టిన ప్రధాని నరేంద్ర మోదీ నాలుగో దఫా కూడా పీఎం అవుతారని చంద్రబాబు జోస్యం చెప్పారు. ఇలా లోకేశ్ ఫ్యూచర్ తో మొదలుపెట్టి%ా% తన ఫ్యూచర్ ప్లాన్లను కూడా అలా ఎలాంటి మొహమాటం లేకుండా చంద్రబాబు బయటపెట్టిన తీరు ఆసక్తి రేకెత్తిస్తోంది.

## హైడ్రా కూల్చివేతలపై దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు



ప్రజా గొంతుక డెస్క్ కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కూల్చివేతలు చేయాలంటే అధికారులు ముందు ఓల్డ్ సిటీ నుండి మొదలు పెట్టడాలని ఎమ్మెల్యే అన్నారు. సిటీలో కూల్చేస్తే మా దగ్గర కూడా కూల్చండని అధికారులకు సూచించారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షం వ్యవహరిస్తున్నారు అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇండ్లను అధికారులు తొలిగించడం సరైంది కాదన్నారు. అధికారులు తామే సుప్రీం అనుకుంటున్నారాణి చెప్పారు. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తే ఆ ప్రభుత్వాలకు మనుగడ ఉండదన్నారు. రోజూవారి వ్యాపారాలు చేసుకునే పేదలను అధికారులు కూల్చివేతల పేరుతో ఇబ్బంది పెడుతున్నారని వెల్లడించారు. కుమారి అంటీకి ఒక న్యాయం%ా% సామాన్యులకు మరో న్యాయమా అని ఆయన ప్రశ్నించాడు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే దానం తెలిపారు. హైదరాబాద్ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఉండలేన్నారు. తనకు రాజకీయం ఇచ్చింది హైదరాబాద్ కాబట్టి.. తాను ఖైరతాబాద్ నియోజకవర్గానికె పరిమితం కాదు..హైద్రాబాద్ లో ఎక్కడ ప్రజలకు ఇబ్బంది వచ్చినా దానం అన్నా ముందుంటాడు. గతంలో నేను హైడ్రా విషయంలో మాట్లాడిన ఇప్పుడు ఫుట్‌పాత్ ల విషయంలో మాట్లాడుతున్న అంటే అది ప్రభుత్వానికి చెడ్డపేరు రావొద్దనేదే నా అభిప్రాయమని ఎమ్మెల్యే దానం తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తా.

గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర మురళి గౌడ్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 23:



మెదక్ జిల్లా. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే తప్పకుండా పోటీ చేస్తానని పత్రికా ప్రకటనలో తెలిపారు. గత సర్పంచి ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన కానీ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను, గ్రామ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పార్టీని బలోపేతం చేయడంలో ముందున్నాడు.గ్రామంలో పలు సేవా కార్యక్రమాలను తన సొంత నిధులతో, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కలుపుకొని గ్రామ సమస్యలను పరిష్కరించడంలో, తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేసి విజయకేతనం ఎగరవేసే దిశగా పనిచేస్తానని తెలిపారు.

# మంత్రిపదవి ఎమ్మెల్సీ స్థానిక సంస్థల్లో యాదవులకు ప్రాధాన్యత కల్పించాలి

## కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులదే కీలకపాత్ర

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



సదర్ ను రాష్ట్రపండుగగా గుర్తించినందుకు సీఎం రేలవంత్ రెడ్డికి మరియు ఎంపీ ఏం అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన అఖిల భారత యాదవ మహాసభ నూతన అధ్యక్షులు రవీంద్రనాథ్ యాదవ్గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి యాదవులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇటీవల జైపూర్ లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం గురువారం ఉదయం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడాతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో పాటు టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల సీట్ల కేటాయింపుల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్, కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్ సోం ప్రకాష్ యాదవ్,జాతీయ ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్ సింగ్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి , దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్. లక్ష్మణ్ యాదవ్ , నియామక పత్రాన్ని విడుదల చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి బల్బీర్ సింగ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ న్యాయకత్వం తనపై నమ్మకం ఉంచి, గురుతర రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన తండ్రి కీ.శే. చింతల లక్ష్మణ్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభకు చేసిన సేవలే స్ఫూర్తిగా అందరికీ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు రావడం జరిగింది చెప్పారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా, కోకపేట్ శ్రీ కృష్ణ యాదవ్ భవాన్ ట్రస్ట్ ఛైర్మన్ గా పనిచేసిన అనుభవంతో యాదవుల అభివృద్ధి కోసం మరింత సమర్దవంతంగా పని చేస్తానని అన్నారు. అలాగే దశాబ్ది కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన జాతీయ సంరక్షకులు బద్దుల బాబురావు యాదవ్ వంటి అనుభవజ్ఞులతో పనిచేయడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి యదవులందరిని సంఘటిత పరిచి వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని విభాగాలను కలుపుకొని పునః పరిశీలించి కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. కులగణన జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకులతో చర్చించి తగన కార్యాచరణ రూపొందించి, తనవంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాజ్యసభ సభ్యులు ఏం అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘన నివాళులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ లింగోజిగూడెం నందు గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అనన్య సామాన్యమని కీర్తించారు. దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి ఎప్పటికీ అనుసరణీయమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చినుకని యువరాజు, బోయ సంజీవ, దాచేపల్లి వెంకటరమణ, రాములు కటకం నరసింహ, దాచేపల్లి శ్రీమన్నారాయణ, బాతరాజు వెంకటేశం, ఊర్మిల రేణుక, సిద్దు తదితరులు పాల్గొన్నారు.




# బాల్య మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన యువ ఫౌండేషన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మా బాల్యమిత్రుడు, తంగడపల్లి వాస్తవ్యులు, ఉదరి శ్రీనివాస్ అకాల మరణం చెందిన సందర్భంగా, వారి కుమార్తె భవిష్యత్తు కోసం, ఉదరి శ్రీనివాస్ కుటుంబానికి (2000-2001) ఎస్ఎస్సి యువ ఫౌండేషన్ తరపున, ఉదరి శ్రీనివాస్ కుటుంబానికి యువ ఫౌండేషన్ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. శ్రీనివాస్ కుటుంబానికి 33 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉడుగు నాగరాజ్ వర్కాల వెంకటేష్, కేతరాజు మల్లేష్, బెడదం లింగస్వామి, గ్యార సుధాకర్ ఉదర వెంకటేష్ ,దాసరి నరేందర్, అంతటి శివలింగం, డౌల తిరుమలేష్యువ ఫౌండేషన్ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది.




# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామంలో 23 ఒకటో నెల 2025 రోజున ప్రజా పాలన గ్రామసభ జరిగింది. అందులో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు రెండు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మూడు రేషన్ కార్డ్స్ నాలుగు రైతు భరోసా ఈ నాలుగు స్కీం లలో ప్రజలకు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు.కాబట్టి ఈ నాలుగు స్కీం లలో అర్హత కలిగిన లబ్ధిదారులకు మాత్రమే వర్తించే విధంగా అధికారులు ప్రయత్నం చేయగలరని ఆర్టిఐ రక్షక్ టీం సభ్యులు రోశనగారి యాదయ్య బుగ్గ రాములు రోశనగారి అంజయ్య తదితరులు కోరారు.

# క్రీడలు ఆడటంతో నే శారీరక పటుత్వం, మానసిక ప్రశాంతత ఎంఈఓ గుండా క్రిష్ణ మూర్తి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజక వర్గం :జనవరి:23






క్రీడలు ఆడటంతో నే శారీరక పటుత్వం, మానసిక ప్రశాంతతఅని మండల విద్యాధికారి (ఎంఈఓ) గుండా క్రిష్ణ మూర్తి అన్నారు స్థానిక హాలియా మున్సిపాలిటీ పరిధిలో ని ట్రైం పాఠశాలలో నిర్వహించిన యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను మండల విద్యాధికారి గుండా క్రిష్ణ మూర్తి ప్రారంభించటం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల ఎన్నో ఉపయోగాలు వున్నాయి అని క్రీడా రంగంలో రాణించటం వల్ల వివిధ హోదాలలో ఉద్యోగ అవకాశాలు వున్నాయి అని వాటిని క్రీడాకారులు ఉపయోగించుకోవాలి అని సూచించారు విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కుడా రాణించాలి అని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ కత్తి కోటి రెడ్డి,మంద నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మాజీ కోఆప్షన్ సభ్యున్ని పరామర్శించిన నవీన్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,జనవరి 23:

మెదక్ జిల్లా. శివంపేట మండల మాజీ కోఆప్షన్ సభ్యులు దావూద్ కంటి చికిత్స చేసుకున్నాడని తెలిసి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా దావూద్ ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బీచ్కుందు అంజయ్య, బిజిలిపురం సత్తయ్య కమలయ్య గారి వెంకటేష్, వంజరి గౌరీ శంకర్, లస్కర్ ఆంజనేయులు,మెతుకు మల్లేష్, కమ్మరి ఆచారి, సరిగారి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుక

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా రాయికల్ మండలం రామాజీపేటలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గణేష్ ఉత్సవ కమిటీ రామాజీపేట వారి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా సభ్యులు దుగ్యాల రమాపతిరావు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదుర్కొనేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటన్ని కీర్తించారు దేశం కన్నా ఏదీ మిన్న కాదు అని చెప్పిన ఆ యోధుని స్ఫూర్తి యువతకు ఆదర్శం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ కమిటీ అధ్యక్షులు , కార్యవర్గం , దుగ్యాల రాజేశ్వరరావు, రవీందర్ రావు, కోల రాజు , సంతోష్ రావు,కొత్తకొండ రవి , పుప్పాల సాయి కృష్ణ, పందిరి శ్రీనివాస్ , ఎనుగంటి రాములు ,ఆర్యన్, నాగేల్లి గంగారం , గంగ స్వామి, పల్లికొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ,సీసీ డ్రైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంఖుస్థాపన

ప్రజా గొంతుక జనవరి 23 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ పట్టణంలో 30కోట్ల రూపాయలతో పట్టణ నందలి 20 వార్డులో సీసీ రోడ్డు ,సీసీ డ్రైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, సీసీ డ్రైన్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శంఖుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు.పట్టణంలో పలు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.30కోట్ల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగింది అన్నారు.దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సభ్యులందరూ సహకరించాలని కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కొన్ని వార్డుల ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,వైస్ చైర్మన్ రహాత్ అలీ, మాజి ఎంపీపీ జాని యాదవ్,పట్టణ కౌన్సిలర్లు కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం యాదవ్,హన్మంతు వెంకటేష్ గౌడ్, వడ్త్య దేవేందర్ నాయక్, భూదేవి సైదులు, రైయిస్, జయప్రకాశ్ నారాయణ,ప్రదీప్, శ్రీను,ఇల్లియస్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు శిరందాస్ కృష్ణయ్య,పాప నాయక్,మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ బి సి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క సంజీవ కుమార్ యాదవ్,మున్సిపల్ ఏ ఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో3,7,11, వార్డులలో సభలు విజయవంతం కమిషనర్,పురపాలక సంఘం, హాలియా

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజక వర్గం జనవరి :23





నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, ప్రజా పాలనలో పారదర్శకతను పెంపొందించుటకు మరియు లబ్ధిదారుల ఎంపికను సమర్థంగా నిర్వహించుటకు వార్డు సభలు నిర్వహించబడుతున్నాయి. (23.01.2025) వార్డు 3, వార్డు 7, వార్డు 11 లో వార్డు సభలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు సలహాదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్లు పుర ప్రముఖులు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ వార్డు అధికారులు, టీమ్ లీడర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారుల ఎంపిక, అర్హతలు, అవసరమైన పత్రాలు, ప్రభుత్వ పథకాల వివరాలను ప్రజలకు వివరణాత్మకంగా తెలియజేశారు.ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను, అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మున్సిపాలిటీ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ అవసరాలను, సమస్యలను అధికారులకు తెలియజేయవలసిందిగా కోరడమైనది.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

తుమ్మల నాగేశ్వరరావు వలిగొండ జనవరి 23 ప్రజా గొంతుకప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్గా భూక్య నాయక్ ప్రమాణ స్వీకరానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాతో 40 సంవత్సరాల అనుబంధం ఉన్నదని ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకోవడానికి ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసమే తపన పడుతుందని రైతులను.అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన మార్కెట్ చైర్మన్ భూక్య నాయక్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి చిట్టి జనార్దన్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య కాసుల వెంకన్న పలుసం సతీష్ గరిసె రవి కీసర్ల మహేందర్ రెడ్డి డైరెక్టర్లు గుండు దానయ్య తదితరులు పాల్గొన్నారు

# 3,వ రోజు 03,17వార్డు సభలో పాల్గొన్నమున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల పట్టణ కేంద్రంలోని లింగోజిగూడెం 03,వ వార్డు మరియు 17,వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.చైర్మన్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సారధ్యంలో ప్రజలందరికీ పథకాలు చేరవేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టారు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించి రాష్ట్రంలో అమలవుతున్నటువంటి అభివృద్ధి, ఏర్పడిన సంవత్సర కాలంలోనే అనేక పథకాలను పథకాలను అమలు చేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఎన్నికలలో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసే ప్రతిపాదన పూర్తి అవుతున్న సందర్భంగా జనవరి 26 తారీకు నాలుగు పథకాలను ప్రజలకు అందించి ప్రభుత్వం ప్రజల కొరకై ప్రజా పాలనలో ప్రజల వద్దకే ప్రభుత్వమని మీ ముందుకు వచ్చాము అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహ రెడ్డి, కౌన్సిలర్ బండమీది మల్లేష్, గోపగొని లక్ష్మణ్, నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, శాదిఖాన్ చైర్మన్ కరీం,ఊదరి నరసింహ, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు తొర్పునూరి శ్రీకాంత్, పెద్దగొని రమేష్, బండమీది ఎల్లప్ప, వెంకటేష్, కళ్లెం దయాకర్, ఎర్రగొని లింగస్వామి, శంకర్ రెడ్డి, కయ్యుమ్ పాశ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న వెయ్యి గొంతులు లక్ష డప్పుల రంగారెడ్డి ల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేద్దాం

మహేశ్వరం 28 న మందకృష్ణ మాదిగ రాక ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రావుగళ్ల బాబు మాదిగ ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుదేశాపగా రాంచందర్ మాదిగ ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలన్నారు మహేశ్వరం మండల ఇంచార్జ్ ఒక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ కళాబృందం రథయాత్ర, ఈరోజు మహేశ్వరం మండలం లో అమ్మిర్పేట్, గోల్లూరు, నాగిరెడ్డిపల్లి, నాగారం, నందిపల్లి గ్రామలా మిడిగా కళాబృందం రథయాత్ర, డప్పు ప్రదర్శన నిర్వహించడం జరిగింది తదనంతరం మహేశ్వరం మండల కేంద్రంలో వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాదిగ, మాదిగ ప్రజాప్రతినిధులు మాజీ జడ్పీటీసీ యాచారం జంగయ్య మాదిగ, హన్మగాళ్ల చంద్రయ్య మాదిగ మాజీ ఎంపిటిసి,మాజీ సర్పంచ్ మహేశ్వరం సన్నగంటి ఆనంద్,పొత్తుల రఘుపతి మాదిగ ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ .కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28 రంగారెడ్డి జిల్లా కేంద్రంలోని మహేశ్వరం మండల్ కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు కావున మాదిగలు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు డప్పుతో కదలి రావాలని వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహా ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాదిగ, బాచిలకూర స్వామి, రాంచందర్, కొత్తగూడెం జగన్ ఎంఇఎఫ్ మండల్ అధ్యక్షులు, తొంట నర్సింహా, నర్కుడ అర్జున్ మాదిగ, గుండెపు రాములు మాదిగ,అశపల్లి శంకరయ్య,ఆగమయ్య, ఏడుపుల గణేష్, కొందోని మహేందర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

/ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ
ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



ప్రభుత్వాలు మారుతున్న గాని చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోతే జిల్లా మంత్రులను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ డిమాండ్ చేశారు.ఈరోజు చౌటుప్పల్ మండల కేంద్రంలోని సాధిఖనలో ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ 24వ మండల మహాసభ నిర్వహించడం జరిగింది, మహాసభ ప్రారంభ సూచికంగా స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను మండల అధ్యక్షులు బర్రె రాజు ఆవిష్కరించి, నాయకులు అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మహాసభను ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ పాలకొల్లు మారుతున్న గాని చౌటుప్పల్లో డిగ్రీ కళాశాల కలగానే మిగిలిపోయిందని గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం చండూరు బహిరంగ సభలో చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని, ఎన్నికల హామీగా మలుచుకుని ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసింది కానీ నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల కోసం ఊసు ఎత్తడం లేదు హైదరాబాద్ కి కూతబెట్టి దూరంలో ఉన్న చౌటుప్పల్, విద్యార్థులు హైదరాబాద్కు చదువుకోడానికి వెళ్తున్నారు కావున ప్రభుత్వం తక్షణమే డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చేయాలని, అదేవిధంగా పెండింగ్లో ఉన్న 8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ల కోసం ప్రైవేట్ యజమానులు ,విద్యార్థులు రోడ్లమీద వచ్చి ధర్నాలు చేస్తున్న గాని ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంది అదేవిధంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యుజిసి ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎస్ఎఫ్ఐ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించి విద్యార్థి ఉద్యమాలకు వేగుచుక్కగా విద్యార్థుల సమస్యల కోసం నికరంగా పోరాడుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ ఉందని కొనియాడారు ఈ మహాసభలో చౌటుప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని , పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాదేవి సైదులు , ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కరక మోహన్, లక్ష్మీపతి బోదాసు నరేష్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు తీగుళ్ల శ్రీనివాస్, ప్రకాష్, మనోజ్, శ్రావణ్,వరుణ్,నగేష్,కిషోర్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్హతను బట్టి విద్యుత్ ఆర్టిజన్స్

కన్వర్షన్ ను అమలు చేయాలి ఆర్టిజన్స్ జెఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్
జిల్లా కన్వీనర్ కొండ నకులుడు నాలుగో రోజుకు చేరిన ఆర్టిజన్ ల రిలే నిరాహార దీక్షలు
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి23) సూర్యాపేట:




విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్ ను విద్యార్హతను బట్టి కన్వర్షన్ ను అమలు చేయాలని ఆర్టిజన్స్ రాష్ట్ర జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ యన్నమల్ల నరేందర్, జిల్లా కన్వీనర్ కొండ నకులుడు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ విద్యుత్ కార్యాలయం వద్ద టీవీ ఏసి జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టిజన్స్ రిలే నిరాహార దీక్షలు గురువారానికి నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20 సంవత్సరాలుగా ఎవరికి ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ ను అమలు చేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్ కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్ లను జూనియర్ లైన్ మెన్ లు గా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం ప్రభుత్వ పరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా ఉపాధ్యక్షులు హరిదాస్యం సత్యబాబు, జిల్లా కో కన్వీనర్ అక్కినపల్లి శ్రీశైలం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసి గుంపుల యాకయ్య, జిల్లా వైస్ చైర్మన్ తిరపయ్య, జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దాసోజు రవీంద్ర చారి, డివిజన్ ప్రెసిడెంట్ సంకేపల్లి దయాకర్ రెడ్డి, హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్ పబ్బ మల్లయ్య, కో చైర్మన్ పగడాల విజయ్ ప్రకాష్, మహిళా నాయకులు నిమ్మనగోటి నాగమణి, జి, దీప్తి, పి, లక్ష్మమ్మ, జి, శివలీల, ఎండీ సఫియా, ఈశ్వరమ్మ, శ్రీవిద్య, తదితరులు పాల్గొన్నారు





# డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో మాతృశ్రీ ప్రభంజనం

### ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్

మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ మొదటి, మూడవ, ఐదవ సెమిస్టర్ ఫలితాలలో చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని గజ్జి శిరీష (బిఎస్సీ -బిజెడ్సి ) 10/10 ఎస్జిపిఎ సాధించగా మరో 30 మంది పైగా విద్యార్థులు 9.0 కంటే ఎక్కువ %ూ+ూ% ఎస్జిపిఎ సాధించి ఉత్తమ ప్రతిభను కనబరిచారు ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.విద్యార్థులు ప్రణాళికతో చదువుతూ. ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కోరారు. మరియు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించార ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపీడివో డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

### ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో డిటి ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా అన్ని పార్టీలకు అతీతంగా అర్హులైన వారి అందరికీ వర్తింపజేయాలని రేషన్ కార్డుకు ఇండ్లకు ఇండ్ల స్థలాలకు రైతు భరోసా కు ఫోర్ వీలర్ కారుకు లింకు పెట్టడం సరైనది కాదని అందరికీ వర్తింపజేయాలని వినతి పత్రం అందజేశారు.ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా భూమిలేని కూలీల అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలి సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ మండల కమిటీ సభ్యులు నందీశ్వర్ అధికారులతో మాట్లాడారు.ఈ వినతిపత్రం కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి నరసింహారెడ్డి చెరుకు రమేష్ ఘర్ష నరసింహ నత్తి శంకరయ్య తిగుళ్ల బిక్షం పగడాల బిక్షం %%జంగయ్య ఎండి సోయల్ ఘర్షలింగస్వామి చింతల మధు గడగోట్టి జంగయ్య ఆవన గంటి అచ్చయ్య చింతల రమేష్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 24 న ఎన్ హెచ్ ఎం ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో హిమైత్ నగర్



హైదరాబాదులో ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్లతో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహ, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. బాలసుబ్రమణ్యం మరియు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఒక ప్రకటనలో వారు తెలియజేశారు.జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్. ఈ సమావేశానికి 33 జిల్లాలలో పనిచేస్తున్న ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ జిల్లాకు ముగ్గురు చొప్పున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# దేవాలయ భూములను కాపాడాలంటూ ఎమ్మెల్యేకువినతిపత్రంఅందజేసినగ్రామస్తులు..

### ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆంజనేయ స్వామి శివాలయాలకు సంబంధించిన అన్యకాంతమైన దేవాలయ భూములకు హద్దురాలు పాటించి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని దేవాలయ కమిటీ చైర్మన్ అయితే గోని పరమేష్ గౌడ్ మాజీ ఎంపిటిసిలు అయితే గోని శంకర్ ఆవుల వెంకన్న కలసి గురువారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు

# దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర మరువలేనిది..

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్..ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



నేతాజీ సుబాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కరీమాబాద్ లోని రామ్ లక్ష్మణ్ గార్డెన్ వద్ద గల సుభాష్ సెంటర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్.ఈ సందర్భంగా సుబాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలను నరేందర్ గుర్తు చేసారు..బారత స్వాతంత్ర్యం కోసం సుబాష్ చంద్రబోస్ ఎన్నో పోరాటాలు చేసారన్నారు..ఆజాద్ హింద్ ఫౌజు స్థాపించి బారత దేశానికి సైన్యాన్ని తయారు చేసారన్నారు..వారి ఆశయాలను కొనసాగిద్దామని నరేందర్ అన్నారు..



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

### ఎమ్మెల్యే వేముల వీరేశం వలిగొండ జనవరి 23 ప్రజా గొంతుక ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు గురువారం వలిగొండ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ నూతన చైర్మన్.గా భూక్య నాయక్ ప్రమాణ స్వీకారం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో మాట్లాడుతూ గతంలో ఏ. ప్రభుత్వం చేయనటువంటి పని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకే కాదు సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాయక్.వైస్ చైర్మన్ మల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మా అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్.చిట్టేది జనార్దన్ రెడ్డి ఉపేందర్ బోస్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య గరిసె రవి పలుసం సతీష్ యుగంధర్ రెడ్డి కీసర్ల మహేందర్రెడ్డి.అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డ్,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని భువనగిరి జనవరి 23 ప్రజా గొంతుక ప్రతినిధి.



అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు అందజేయాలని, అధికార పార్టీ నేతలకు కాకుండా అర్హులైన నిరుపేదలకే అందేటట్టు చూడాలని బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అలాగే రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, కౌలు రైతులకు ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేసి ఆదుకోవాలని ఆమె అన్నారు.



# 2005-06 పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

### ప్రజా గొంతుక వికారాబాద్

మేకవనం పల్లి గ్రామం మొయిన్ పేట్ మండలం వికారాబాద్ జిల్లా ప్రభుత్వ పారశాల 2005-2006 లో పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని అందరూ కలిసి వారి పాత జ్ఞాపకాలను గుర్తుకుచేసుకుని ఆనందంలో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో ఒకరి సాధక భాధకాలు ఒకరు పంచుకుంటూ ఎవరికీ ఏ కష్టం వచ్చినా కలిసి కట్టుగా ప్రతి ఒక్కరు సహకరిద్దామని ప్రతిజ్ఞ చేసారు.ఇక ముందు కూడా ఎవరికీ ఏ ఆపద వచ్చినా వారి కష్టసఖాలలో పాలు పంచుకుంటామని దీనికి మన మిత్రులు అందరు సహకరించి ముందుకెళ్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు రాజేష్,అమరపాల్,శివ,అశోక్,షబ్బీర్, శ్రీనివాస్, మల్లికార్జున్, దశరథ్,రవీందర్ బాలరాజ్,నరేష్,మహేష్,అనంత్ రెడ్డి, శివ కుమార్, ఎల్లాగౌడ్, శ్రీశైలం,సాయినాథ్,రాధిక, మంజుల, నిర్మల, మమత, విగ్నేశ్వరి, సంధ్య, సంగీత,రాజేశ్వరి, సరళ, మల్లేశ్వరి, అనిత, నజీరా, నవనీత తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసిన తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేసారు.




# రియల్ ఎస్టేట్ ఆఫీస్ దగ్ధం.... 15 లక్షల రూపాయలు ఆస్తి నష్టం

### పెద్దపులి నాగారం గ్రామంలో ఘటన రియల్ ఎస్టేట్ వ్యాపారి షాబుద్దీన్ ఖాన్, ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.... ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి షాబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ... షార్ట్ సర్క్యూట్ వలన దాదాపు 15 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు తెలియజేశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగింది వెంటనే ఫైరింజన్లు రావడం జరిగింది మంటలను అదుపులోకి తీసుకురావడం జరిగింది. అని రియల్ ఎస్టేట్ వ్యాపారి షాబుద్దీన్ ఖాన్ తెలియజేశారు. పోలీసులు ఈ ఘటన పైన విచారణ చేపట్టారు

# లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు సిపిఐ పట్టణ కమిటీ

### వలిగొండ జనవరి 23 ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ. ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా అక్రమాలు అవకతవకలు జరిగాయని సిపిఐ వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఆరోపించారు వలిగొండలో ఇండ్ల కోసం సర్వే చేసిన అధికారులు పూర్తిగా అర్హులని కాకుండా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడం ఏమిటని, బహులాంతస్తులు ఉన్న వారిని ఈ లబ్ధిదారుల లిస్టులో పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు తూతూ మంత్రంగానే సర్వే చేశామంటే చేశామని విధంగా అధికారులు వ్యవహరించారని , ఇందులో అర్హులైన పేదలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు అర్హుల లిస్టు చూస్తే అధికారుల పనితనం మనకు కనబడుతుందన్నారు వలిగొండలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిగా అసంబద్ధంగా ఉందని సరైన జవాబుదారీతనం అధికారుల వద్ద లేదని వెంటనే అర్హులైన వారి జాబితా ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ బొడిగే సుదర్శన్ పారుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు



# మా ఊరికి దారేది దయచేసి మా ఊరి పరిస్థితి చూడండి

**ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి**







వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న కోర్పోల్ గ్రామం పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్న పరిస్థితి కిలోమీటర్ వ్యవధిలో ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా మూడు నాలుగు ప్రాంతాలలో రోడ్డు సగం తెగిపోయి నానా ఇబ్బందులు పడుతున్న గ్రామా వాహనదారులు వర్షాకాలం పొలాలు నాట్లు వేయడానికి సూరిపల్లి గ్రామానికి చెందిన సుమారు 10 నుంచి 15 కేజీ వీల్స్ బిగించి ట్రాక్టర్లు హిస్టారీతిగా తిరగడం వలన నాలుగు సంవత్సరాలలో రోడ్డు పూర్తిగా బొందల మాయమైపోయి ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్న దుస్థితి దానికి తోడు రోడ్డుకు ఇరువైపులా తుమ్మ చెట్లు పెరిగి రోడ్డు కమ్ముకొని సాయంత్రం దారి కనిపించని పరిస్థితి పలుమార్లు ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయాల పాలైన పరిస్థితి ఎన్నిసార్లు అధికారులకు రాజకీయ నాయకులకు విన్నవించుకున్న పట్టించుకునే పరిస్థితి లేదని చిన్న కోర్పోల్ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా చిన్న కొర్పోల్ నుండి పెద్ద కొర్పోల్ మధ్యలో వట్టి వాగు వలన రాకపోకలకు వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్న రెండు గ్రామాల ప్రజలు పెద్ద కొర్పోల్ గ్రామానికి చెందిన రైతులు వారి వ్యవసాయ భూములకు వాగు దాటి రావాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు పంటలకు ఎరువులు వేయాలన్న కూలీలు వెళ్లాలన్న పంట పండిన తర్వాత తిరిగి ఇంటికి చేరాలన్న వాగు వలన వర్షాకాలం దాటలేక కేవలం కిలోమీటర్ వ్యవధిలో వాగు దాటలేక తిరిగి రావాలంటే నెక్కొండ నుండి రావడానికి 18 కిలోమీటర్లు పోవలసిన పరిస్థితి ఇప్పటికైనా తక్షణమే వట్టివాగును పరిశీలించి వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు చుట్టుపక్క గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు నాగారం నుండి చిన్న కోర్పోల్ కేవలం మూడు కిలోమీటర్లు ఫరెస్టు నుండి రహదారి లేక గత ప్రభుత్వం సత్యవతి రాథోడ్, శంకుస్థాపన చేసి ఒక రెండు కిలోమీటర్లు మట్టి రోడ్డు పనులు చేపట్టారు ఆ తర్వాత వదిలేశారు ఎందుకు పనులు ఆగాయి ఎందుకు మిగతా పని చేపట్టలేదు గ్రామ ప్రజలకు అర్థం కాక పనులు ఎప్పుడు ప్రారంభమైతాయని వేచి చూస్తున్నా రు తక్షణమే ఆగిపోయిన పనులను పునర్ ప్రారంభించి పనులు చేపట్టాలని నాగారం చిన్న కోర్పోల్ గ్రామల ప్రజలు కోరుతున్నారు దయచేసి పనులు పెట్టండి కనీసం రహదారులు లేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలు ఓట్లు అడగండి మాకు నోట్ల అవసరం లేదు మందులు విందులు అంతకన్నా అవసరం లేదు దయచేసి మా రహదారులు పరిశీలించి పనులు ప్రారంభించాలని కోరుచున్నాము వట్టి వాగుపై గత ప్రభుత్వం శిలాఫలకం వేసి శంకుస్థాపన చేసినారు ఎలక్షన్లు గడిచిపోయి ప్రభుత్వాలు మారినాయి కానీ శిలాఫలకం అలానే ఉంది వాగు అలాగే ఉంది ప్రజల ఇబ్బంది తీరలేదు వట్టి వాగుపై బ్రిడ్జి పనులు ప్రారంభం కాలేదు మాన ఊరు రహదారులు బాగు చేయడానికి రాజకీయాలు పక్కన పెట్టి మన మంతా యువకులు సీనియర్ నాయకులు ఒక తాటిపై నిలబడి మన గ్రామ అభివృద్ధిని చేసుకుందాం మండల లీడర్లను కలిసి మన గ్రామ పరిస్థితిని వారి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గ్రామ అభివృద్ధిని చేసుకుందాం మన ఊరి రహదారుల కొరకు కలిసి ముందుకు పోదం

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1, 2, 4,15,16, 20, 39, 40 %ఽ% 41వార్డులలో చేయ తలపెట్టిన 4కోట్ల 41లక్షల 80వేల రూపాయల విలువగల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి .కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్లుఅర్కల భూపాల్ రెడ్డి,మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్,బొక్క రాజేందర్ రెడ్డి,సిద్ధాల పద్మ అంజయ్య,మధారి.సురేఖ రమేష్,రేఖ లక్ష్మణ్ ముదిరాజ్,కో- ఆప్షన్ సభ్యులు,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు భూపేష గౌడ్ , జటావత్ శ్రీను నాయక్,కార్యకర్తలు మరియు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# తెల్లాపూర్ లో 17 కోట్ల 82 లక్షల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**ప్రజా గొంతుక న్యూస్ జనవరి23**









తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 17 కోట్ల 82 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక మున్సిపల్ పాలకవర్గంతో కలిసి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రణాళికల రూపొందిస్తూ పనిచేస్తున్నామని తెలిపారు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఒకే రోజు 17 కోట్ల 82 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉందన్నారు మున్సిపల్ అభివృద్ధికి భవిష్యత్తులోనూ అండగా నిలుస్తామని తెలిపారు అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అన్నారుఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి తప్ప అభివృద్ధిలో కలిసిమెలిసి పారదర్శకంగా పనిచేయాలని అన్నారు హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ఆయా వార్డుల కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రిపబ్లిక్ డే వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి.తోటమల్ల రమణ మూర్తి

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం జనవరి 26న జరగనున్న రిపబ్లిక్ డే వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జాతీయ మాల మహానాడు జిల్లా కన్వీనర్ తోటమల్ల రమణ మూర్తి అధికారులకు,అనధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని చర్ల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జనవరి 26 ఆదివారం జరగబోవు రిపబ్లిక్ డే వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరారు. భారత గణతంత్ర దినోత్సవం రోజున రాజ్యాంగ నిర్మాతను స్మరించుకోవడం భారత పౌరులుగా మన బాధ్యత అని అన్నారు. అలాగే అంబేద్కర్ గురించి నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు, విద్యార్థులకు అవగాహన కల్పించేలా రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనే వక్తలు ప్రసంగించాలని కోరారు. అంబేద్కర్ ఐడియాలజీ ద్వారా గానే సామాజిక స్పృహ,ప్రజా చైతన్యం లభిస్తుందని తెలిపారు. ప్రపంచ దేశాలకు ఆదర్శవంతంగా నిలవడానికి, భారత రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ని మర్చిపోవడం అంటే భారత రాజ్యాంగాన్ని గౌరవించకపోవడమే అని అన్నారు. అంబేద్కర్ పట్ల ఎవరైనా వివక్ష చూయించి రిపబ్లిక్ డే వేడుకల్లో చిత్రపటాన్ని పెట్టని యెడల జాతీయ మాల మహానాడు నాయకులు,కార్యకర్తలు అంగీకరించరని హెచ్చరించారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 15,000 ఆర్థిక సాయం

**ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో**





కడ్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పరామర్శించి, ఆర్థిక సాయం అందజేసింది. ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి అయిన జర్పుల దశరథ్ నాయక్ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ మరియు కుమ్మరి లక్ష్మయ్య మృతదేహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సిద్దిగారి శివ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మూడు కుటుంబాలకు రూ. 5,000 చొప్పున ఆర్థిక సాయం అందించారు. మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్దిగారి శివ కుటుంబానికి ?30,000 ఆర్థిక సాయం అందజేశారు.రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్‌తో మరణించిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఆయన కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రస్ట్ ద్వారా మల్లయ్య కుటుంబానికి ?5,000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ ఎంపీటీసీ కుమార్, రైతు సమితి అధ్యక్షులు నరసింహ బాలకృష్ణ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ అలీ, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, మాజీ వార్డు సభ్యులు గణేష్, నాయకులు అంజి, జితేందర్ రెడ్డి, రమేష్, పవన్ కృష్ణ, శ్రీకాంత్, రమేష్, సురేష్, దాసు వెంకటేష్, శివ, యాదయ్య, శ్రీశైలం, సైదులు, టిక్ లాల్, కృష్ణ కుమార్, ఇమ్రాన్, మల్లేష్, శ్రీను, రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల సంక్షేమానికి, మృతుల కుటుంబాలకు నేరుగా సాయం అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు మరోసారి చాటిచెప్పింది.

# అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలి

దేగల పాండు యాదవ్ భువనగిరి జనవరి 23 ప్రజా గొంతుక.ప్రతినిధి




భువనగిరి జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మార్కెట్ నూతన.చైర్మన్. ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో గురువారం.స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.టిఆర్ఎస్ నాయకులను తాగుబోతులంటూ ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం తగదని అభివృద్ధి జరిగిందని చెప్పడం అభివృద్ధి ఎక్కడ జరిగిందో చెప్పాలని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేగల పాండు యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు నిజంగా మీరు అభివృద్ధి చేస్తే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందిస్తే అన్ని గ్రామాలలో అన్ని మండలాలలో ఎందుకు వ్యతిరేకత ఏర్పడిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ప్రతిరోజు అధికారులను నిలదీయడమే తప్ప ఎక్కడ సభలు. సజావుగా సాగలేదని ఆయన అన్నారు

# మీర్‌పేట్ జిల్లెలగూడ చెరువులో మహిళా శవం మృతి లభ్యం

ముక్కలుగా నరికి చంపిన భర్త గురుమూర్తి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్‌లో దారుణం భార్యను ముక్కలు ముక్కలుగా నరికి చంపిన భర్త గురుమూర్తి భార్య శరీర భాగాలను కుక్కర్‌లో వేసి ఉడకబెట్టిన భర్త శరీర భాగాలను జిల్లెలగూడ చెరువులో పడేశాడు. నిందితుడు గురుమూర్తి భార్య మాధవిపై అనుమానంతో హత్య చేసిన గురుమూర్తి,కూతురు వెంకట మాధవి కనిపించడం లేదని,ఈనెల 13న పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు అత్తమామలతో పాటు పీఎస్‌కు వచ్చి గురుమూర్తి ఫిర్యాదు చెరువు నుంచి శరీర భాగాలు వెలికితీసిన పోలీసులుభార్య హత్యకు ముందు కుక్కను చంపిన గురుమూర్తి.



# సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో జల్దా లక్ష్మీనాథ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ పరిధి లోని వెంకట్రామ్ రెడ్డి నగర్ లో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అజాద్ హింద్ ఫౌజ్ సేనాని, బ్రిటిష్ దాస్య శృంకలాల నుండి భరత జాతిని విముక్తి గావించడానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన యోధుడు నేతాజీ అని , నేటి తరం యువత ఆయనను ఆదర్శం గా తీసుకుని తమ వంతు భాధ్యత గా దేశ సేవకు ముందుండాలని కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు దిశానిర్దేశ్యం చేసారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు జల్దా లక్ష్మి నాథ్ తో పాటు కార్తీక్ గౌడ్, రషీద్, సంతోష్, కనక రాజు, సంతోష్ బాబు,అన్సార్,సాయి,రాజేష్, మెహబూబీ, తిమ్మయ్య,నీలగిరి, అలాఉద్దీన్, కిరణ్ పాల్గొన్నారు.

# ప్రజాగొంతుక న్యూస్ జనవరి 23,కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి ప్రజలు గ్రామ సభలను సద్వినియోగపరచుకోవాలి
కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులను కొండమల్లేపల్లి ప్రజలు ఉపయోగించుకోవాలని ఈనెల 24 రోజున జరిగే గ్రామసభలు పాల్గొని ప్రజలు తమ తమ కావాల్సిన పథకాలను సద్వినియోగపరచుకోగలరని పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరానికి పేదల వద్దకి సంక్షేమ ఫలాలు అందిస్తుందని దీనిని ప్రతిపక్ష పార్టీలు చూసి తట్టుకోలేక బురద చల్లి ప్రయత్నం చేస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు కళ్ళు తెరిచి చూసి మా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో అందిస్తున్నామని అన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

32వ వార్డు కౌన్సిలర్ జహీర్ ప్రజా గొంతుక న్యూస్,(జనవరి23) సూర్యాపేట:



ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని 32వ వార్డు కౌన్సిలర్ జహీర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గురువారం వార్డు సభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొనుటకు, ఇంటి స్థలం కొరకు, రైతు భరోసా వంటి పథకాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ బి, శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుణగంటి వంశీ, మండారి డేవిడ్ కుమార్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ ఉమారాణి, ఆదినారాయణ, సతీష్, ఆర్ పి పంతంగి లక్ష్మమ్మ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జననమే తప్ప మరణం ఎరుగనిమహనీయుడు

భువనగిరి జనవరి 23 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో గురువారం నాడు.బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడు స్వతంత్ర సమరయోదుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రామన్నపేట మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు మేక అశోక్ రెడ్డి నాగటి ఉపేందర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను

ప్రభుత్వం వర్తింప చేయాలి: 34వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం వర్తింపజేయాలని 34వ వార్డు కౌన్సిలర్ మడి పల్లి విక్రమ్ అన్నారు.రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేయాలని కోరారు. గురువారం వార్డులో ప్రజా పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. ఎవరైతే ప్రజా పాలనలో అసలు పెట్టుకోలేని వారు ఇప్పుడు పెట్టుకుంటే అధికారులు వచ్చి వవిచారణ చేసి అర్హులకు ప్రభుత్వ ఇచ్చే ప్రతి పథకం అందుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రజల వద్దకే పాలన కాబట్టి ఎవరు కూడా అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 34 వార్డు ఇంచార్జ్ సాజీద్,వార్డు ఆఫీసర్, స్వేచ్ఛ, బిల్ కలెక్టర్ జానిమియా,తాహెర్,,అమర్, సక్కు బాయ్,రఘు ,రోజా,జమీర్,అశ్విని,తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు అత్యుత్తమ పురస్కారం

ప్రజా గొంతుక న్యూస్ జనవరి 23




సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సిరిపురం గుండ్ల మాచనూర్ గ్రామాలకు చెందిన ముగ్గురు క్రీడాకారులకు మార్షల్ ఆర్ట్స్ లో అత్యుత్తమ పురస్కారాలు దక్కాయి హైదరాబాద్ పట్టణంలో గల బిర్లా మందిర్ సైన్స్ మ్యూజియం లో కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ రైసింగ్ స్టార్ మార్షల్ ఆర్ట్స్ పురస్కారాలు సిరిపురం గ్రామానికి చెందిన సంగన్న మహేష్ గౌడ్ గోపాల్ విష్ణువర్ధన్ గుండ్ల మాచనూర్ గ్రామానికి చెందిన మన్నే నిఖిల్ లకు అత్యుత్తమ పురస్కారాలు లభించాయి ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి 14 ఇతర దేశాల నుంచి మార్షల్ ఆర్ట్స్ కు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ఇంతటి ఉత్తమ పురస్కారాలు తమ విద్యార్థులకు దక్కినందుకుగాను శిక్షకుడు పోచయ్య, తల్లిదండ్రులు క్రీడాకారులను అభినందించారు

# రామకృష్ణాపూర్ 14 వ వార్డు గ్రామసభలో అర్హులకు రాలేదని ఆందోళన

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్



పట్టణంలో గురువారం జరిగిన నాలుగు పథకాల గ్రామసభలో 14వ వార్డు పోచమ్మ బస్తీలో అధికారులు నిర్వహించి సెలెక్ట్ అయిన జాబితా పేర్లు చదివిన లిస్టులో అర్హత ఉన్నవారి పేర్లు లేకపోవడంతో అనర్హులైన రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయిస్ కి గవర్నమెంట్ ఉద్యోగం చేసినవారి పేర్లు రావడంతో గందరగోళం ఏర్పడినది ప్రజాపాలనలో అనేకమంది రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ పెడితే 13 మంది పేర్లు ఇందిరమ్మ ఇండ్లకి 145 మంది కి మాత్రమే రావడం జరిగింది రోజు కూలి చేసుకునే వారికి ఆటోడ్రైవర్లకు ప్రైవేట్ ఎంప్లాయిస్ కి ఎవరికి రాలేదని గ్రామసభకు వచ్చిన 14వ వార్డు ప్రజలు ప్రభుత్వ ఆఫీసర్లను కాంగ్రెస్ నాయకుల ను నిలదీయగా కొంత గందరగోళ వాతావరణం ఏర్పడినది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నిజమైన అర్హులను గుర్తించి లబ్ధిదారులకు అందజేయాలని వార్డు కౌన్సిలర్ గడ్డం విజయలక్ష్మి రాజు కాంగ్రెస్ ప్రభుత్వా అధికారులని నిలదీసినారు

# ఘనంగా నేతాజీ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల్ పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో నేడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో సుభాష్ చంద్రబోస్ యొక్క పాత్ర చాలా గొప్పదని.ఆయన దేశం కోసం చేసిన సేవ ఎప్పటికి మరవలేనిదని. ఆయన అడుగు జాడల్లో నేటి విద్యార్థులు నడవాలని సూచించారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అడిషనల్ అడ్వకేట్ జనరల్ తేరా రజనీకాంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన

ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం : జనవరి:23

హైదరాబాద్ హైకోర్టు లో తన ఛాంబర్ లో అడిషనల్ అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్ రెడ్డి ని మర్యాదాపూర్వకంగా కలిసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్,కట్టెబోయిన అనిల్ కుమార్ హైకోర్టు న్యాయవాది ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ మన నాగార్జునసాగర్ నియోజకవర్గం ప్రాంతవాసి న్యాయస్థానం లో గొప్ప పదవిని చేపట్టడం గర్వకారణంగా ఉందని సంతోషం వ్యక్తం చేసి అంబేద్కర్ పుస్తకాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు అదే విధంగా రజినీకాంత్ రెడ్డి, మాట్లాడుతూ అనిల్ కుమార్, గత కొన్ని సంవత్సరాలు గా సాగర్ నియోజకవర్గం లో చేపడుతున్న వివిధ సామాజిక సేవలను ముఖ్యంగా యువత కోసం, పేద వర్గాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడారు అదే విధంగా భవిష్యత్తు లో న్యాయవాది వృత్తి లో గొప్ప స్థానానికి చేరుకోవాలని అభిలాషించారు.



## తోమాలపల్లి ప్రజా పాలన గ్రామసభ

ప్రజా గొంతుతో పెబ్బేరు

పెబ్బేరు మండలం తోమాలపల్లి ప్రజా పాలన గ్రామసభ ఇందిరమ్మ ఇళ్ల సర్వే లిస్టు పరిశీలిస్తే రాతి కప్పుతో ఉన్నవారికి కూడా ఇల్లును రాయడం జరిగింది. ఇట్టి విషయం పై అధికారులు మరోసారి ఇంద్రమ్మ ఇళ్ళ సర్వే చేయగలరని తోమాల పల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనడం జరిగింది.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | సత్యమ్మ | | | | |
| 64 | మర్యాద ప్రతాప్ రెడ్డి | - | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 65 | అసీనా బేగం | మహమద్ పాషా | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 66 | నీలం బాలేశ్వరమ్మ | - | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 67 | సూరగాని అంజనమ్మ | ఎస్ గోవర్ధన్ | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 68 | కావలి రేణుక | కావలి విష్ణు | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 69 | బి అరుణ | జి జానకిరాముడు | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 70 | మర్యాద చంద్రకళ | - | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 71 | సురగాని సునీత | ఎస్ బాలాగౌడ్ | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 72 | తుమ్మల మన్నెమ్మ | - | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 73 | కావలి చరిత | - | రాతి కప్పు | రాళ్ళ గోడ | - |
| 74 | గుడిసె సంతోషి | జి రాజు | రాతి కప్పు | ఇటుకల గోడ | - |
| 75 | సురగాని నీలమ్మ | ఎస్ ప్రవీణ్‌గౌడ్ | రాతి కప్పు | ఇటుకల గోడ | - |
| 76 | గుడిసె బుషమ్మ | జి చిన్నరంగన్న | రాతి కప్పు | ఇటుకల గోడ | - |
| 77 | బత్తులపావని | - | రాతి కప్పు | ఇటుకల గోడ | - |

# పెద్దపులి నాగారం లో... మాదిగల రథయాత్ర

మాదిగ కలాబృందా రథయాత్రను విజయవంతం చేద్దాంఈనెల 28న వెయ్యి గొంతులు లక్ష డప్పుల రంగారెడ్డి జిల్లా సన్నాహ్ ప్రదర్శనను విజయవంతం చేద్దాం మహేశ్వరం 28న మందకృష్ణ మాదిగ రాక ప్రజా గొంతుక , ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



పెంట నోళ్ళ నరసింహ మాదిగఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ ఎమ్మెస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులురంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామం నుండి మాదిగ కళాబృందం రథయాత్ర ప్రారంభంమంద కృష్ణ మాదిగ ఆదేశాలన్నారు మహేశ్వరం మండల ఇంచార్జ్ ఒక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ పెద్దపులి నాగారం, నాగిరెడ్డిపల్లి, నందిపల్లి, గ్రామాల మీదుగా కళాబృందం రథయాత్ర, డప్పు ప్రదర్శన నిర్వహించడం జరిగింది ప్రదర్శనలకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోళ్ళ నరసింహ మాదిగ, ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే చేయాలనే డిమాండ్ తో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన జరగబోతుంది. ఈ యొక్క మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈనెల 28 రంగారెడ్డి జిల్లా కేంద్రంలో వెయ్యి గొంతులు లక్ష డప్పుల జిల్లా సన్నాహ్ మహా ప్రదర్శన జరుగుతుంది ఈయొక్క ప్రదర్శనకు మహాజన నేత మందకృష్ణ మాదిగ ఈ యొక్క కార్యక్రమంలో పెద్దపులి నాగారం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది,



## ప్రాజెక్ట్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 23:

మెదక్ జిల్లా. మండల కేంద్రమైన కేజీబీవీ శివంపేట పాఠశాలలో ఫ్లవర్ ప్రాజెక్ట్ ఆర్గనైజషన్ హైదరాబాద్ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది.మరియు ఏకో ఫ్రెండ్లీ ఫ్యాడ్స్ డిస్ట్రిబ్యూషన్ డోనోట్ చేయడం జరిగింది. డో నర్స్- భావన మరియు సిద్ధ,ఈ కార్యక్రమం లో మండల ఎంఈఓ బుచ్చా నాయక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభల పర్యవేక్షణలో ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక జనవరి 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి






అన్నపురెడ్డిపల్లి మండలంలో గురువారం నాడు జరుగుతున్న గ్రామసభలను పర్యవేక్షించిన అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.గ్రామసభల నిర్వాహణలో అధికారులు సభ ప్రారంభించిన వెంటనే నాలుగు పథకాలకు సంబందించిన పూర్తి సమాచారం ప్రజలకు విపులంగా వివరించలని అపోహాలు తొలగించాలి.నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహిస్తున్నామని వివరించారు.సాంకేతిక కారణాల వల్ల నియోజకవర్గంలో పలుచోట్ల అర్హుల పేర్లు నమోదు కాలేదు అలాంటి వారికి అన్యాయం జరగదని తెలిపారు.లిస్ట్ లో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దు అలాంటివారు అధికారులకు దరఖాస్తులు అందించండి మీ దరఖాస్తులు పరిశీలించిన తరువాతే అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని.ఇందిరమ్మ యాప్ ద్వారా చేసిన సర్వేలో ప్రస్తుతం పేర్లు వచ్చినవారు అర్హులుగా ఉండి పేర్లు రానివారికి విడతలవారీగా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.రాజకీయ లబ్ధికోసం గొడవలు సృష్టించే వారి మాటలు నమ్మవద్దు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరుతాయని.గత ప్రభుత్వ పది సంవత్సరాల కాలంలో ఏ ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించిన దాఖలాలు లేవు వారి రాజకీయ చదరంగంలో పావులుగా మారవద్దు అని రాబోయే నాలుగు సంవత్సరాలలో పేద ప్రజలకు నియోజకవర్గ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అందించి వారి కళ్ళలో ఆనందం చూడటమే నా చిరకాల కోరిక ఈ సందర్భంగా మాట్లాడారు.రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ ఇప్పటినుంచి ప్రతిరోజు మండల రెవెన్యూ కార్యాలయంలో అధికారులు కొత్త రేషన్ కార్డులు మంజూరు,మార్పులు చేర్పులు చేస్తూనే ఉంటారు.ఎప్పుడైనా వినియోగించుకోవచ్చు అని రైతుభరోసా గతంలో వచ్చిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు నూతనంగా పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు కాబడిన వారు గతంలో రైతు భరోసా రానివారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఉపాధిహామీ పథకం ద్వారా ఇవ్వటం జరుగుతుంది 2023 - 2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పనిచేసి,కనీసం భూమిలేని వారు ఈ పథకానికి అర్హులు అని జాబ్ కార్డ్ ఆధారంగా ఈ పథకం వర్తిస్తుంది.ఉపాధిహామీ పథకం జాబ్ కార్డు లేనివారు మండల ఎంపీడీవో కార్యాలయం లో ఉపాధిహామీ విభాగంలో జాబ్ కార్డు ఉండవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు



## బేటి బచావో -బేటిపడావో.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం బేటి బచావో -బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా సూపర్వైజర్ సువర్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు సంధ్యారాణి , సూపర్వైజర్ ప్రమీల, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## అర్హత ఉన్న ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 23 (ప్రజాగొంతుక):

అర్హత ఉన్న ప్రతిఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు ఇసామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో అధికారుల అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అమలు లబ్దిదారుల ఎంపిక కొరకు 21.01.2025 నుంచి 24.01.2025 వరకు ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ సభను జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు.ఈ సంధర్భంగా ఆయన ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు, అధికారులు చూపిస్తున్న చొరవను అడిగి తెలుసుకున్నారు.. అధికారులు ప్రజలకు అర్ధం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తుల స్వీకరణ చేయాలసిందిగా సూచించారు.. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తెలెత్తకుండా వారికి ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాల్సిందిగా కోరారు.అర్హులైన లబ్ధిదారులను ఎంచుకునే క్రమంలో ప్రజలు కూడా తమ వంతు సాయం చేయాల్సిందుగా ఆయన కోరారు.మన వార్డ్ వద్దనే ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని, దరఖాస్తులు ఇచ్చి లబ్దిదారులందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.





## అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి..

అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే వార్డు సభలు

31 వ వార్డు సభలో అదనపు కలెక్టర్ పి రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి23) సూర్యాపేట:

అర్హులైన నిరుపేదలు ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేసే క్రమంలో జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారులు చదివిన జాబితాలో పేర్లు లేని వారు మరల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ దరఖాస్తుల ప్రక్రియ ఒక్క రోజుతో ఆగదని నిరంతరం కొనసాగుతుందని అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వార్డు కౌన్సిలర్ కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వార్డులో నిజమైన అర్హులను గుర్తించే అందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. జాబితాలో పేర్లు లేని వారు మరల దరఖాస్తులు చేసుకుంటే అధికారులు పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు జావీద్,వార్డు అభివృద్ధి అధికారిని కవిత,జ్యోతుల శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డా,, బాబా సాహెబ్ అంబెడ్కర్ చిత్రపటాన్ని పెట్టాలి

బొజ్జ శరత్ సామాజిక ఉద్యమ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా

జనవరి 26 న నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నవ భారత రాజ్యాంగం నిర్మాత డా,,బాబా సాహెబ్ అంబెద్కర్ చిత్రపటాన్ని అధికారికంగా ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమ నాయకులు బొజ్జ శరత్ ప్రభుత్వాన్ని కోరారు.దీనిపై ప్రభుత్వము ప్రత్యేక సర్క్యులర్ విడుదల చేయాలని తెలిపారు.ఈ విషయంలో ఏ ప్రభుత్వ ఉద్యోగులు అయిన నిర్లక్ష్యం చేస్తే వారిపై ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ఎజెండా

ప్రజా గొంతుక న్యూస్,(జనవరి23) సూర్యాపేట:

రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని 25వ వార్డు కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జీ కోడి శివ యాదవ్ అన్నారు. గురువారం వార్డు ప్రజా పాలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇంట్లో తప్పకుండా వస్తాయా అని అన్నారు. ఎవరైతే ప్రజా పాలనలో అసలు పెట్టుకోలేదు వారు ఇప్పుడు పెట్టుకుంటే అధికారులు వచ్చి ఎంక్వయిరీ చేసి అర్హులకు ప్రభుత్వ ఇచ్చే ప్రతి పథకం అందుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రజల వద్దకే పాలన కాబట్టి ఎవరు కూడా అధైర్యపడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి సైదులు ముదిరాజ్, యాట వెంకన్న, కోల నాగరాజు, గుంటి సైదులు గోంద్ర హరీష్, మోర శబరి, చందన బోయిన వెంకటేష్, పెండ్యాల మనీ, పవన్, మహేష్, శ్రీనివాస్ చారి, మల్సూర్, సుధీర్, శ్రీకాంత్, వెంకట లక్ష్మమ్మ, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# చెన్నాపూర్ గ్రామంలో సంవిధాన్ గౌరవ అబియన్ కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జనవరి 23 :

మెదక్ జిల్లా శివాంపేట మండలం చిన్నాపురం గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని దళిత కాలనీలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పై ప్రజలకు అవగాహన కల్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల భారతీయ జనతా పార్టీ నాయకులు అశోక్ సదుల, ఎస్సీ మోర్చా జిల్లా నేతలు ఎరుకల బిక్షపతి, మండల బీజేవైఎం అధ్యక్షులు భాస్కర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం:జనవరి :23

జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు2024-25. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్థానిక ప్రభుత్వపాలిటెక్నిక్ నాగార్జున సాగర్ లో 23,24 జనవరి 2025రెండు రోజుల పాటు జరగనున్నాయి. మొదటి రోజు ప్రారంభకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులుకుందూరు జై వీర్ రెడ్డి అతిథులుగా మున్సిపల్చైర్మన్ టి అన్నపూర్ణ, పటేల్ చంద్రశేఖర్ రెడ్డివైస్ ప్రెసిడెంట్ నాట్కో పార్మా, పావూరి రంజిత్ ఏ ఏ ఎస్ ఐ ఎం నాట్కోపార్మా, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిఫల్ ఏ ఐలయ్య, డాక్టర్ శ్రీనివాస్ కన్వీనర్, డాక్టర్ నిరంజన్, ఎస్ కే అస్సార్వెంకట కృష్ణరావుపేష్ణ రావు తదితరులు పాల్గొన్నారు





# మాజీ ఎమ్మెల్యే కుకొవ్వొత్తులతో ఘనంగా నివాళులు..

మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం కొలనురు రైల్వే గేట్ వద్ద ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదురాజ మల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి మృతి తీరని లోటు అని ఆనాడు ఎంతోమంది బీసీలను రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సహించిన నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచంమల్లయ్య రాష్ట్ర కార్యదర్శి కందులసదాశివ్, మాజీవార్డ్ నెంబర్ పల్లపు కొమురయ్య,బండారి చంద్రయ్య,కందుల అశోక్ పటేల్, మాడిశెట్టిశంకరయ్య, కొంగర,శంకరయ్య,వేల్పుల కుమార్, యాదగిరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నలపరాజు రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవల మరణించడంతో సర్వేల్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి చిత్ర పటానికి పులమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినమునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, డిసిసిబి మాజీ డైరెక్టర్ గడ్డం మురళీధర్,మండల అధ్యక్షుడు నర్రి నర్సింహ తదితరలున్నారు.



# భారీగా ప్రజాపాలనలో దరఖాస్తులు

పాపన్నపేటజనవరి 23(ప్రజా గొంతుక)

పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రజాపాలన గ్రామసభ ప్రత్యేక అధికారి డి.ఎల్.పి.వో సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.సంబంధిత అర్హుల జాబితాను పంచాయతీ కార్యదర్శి నాయిమ్ చదివి గ్రామ ప్రజలకు వినిపించారు.ప్రభుత్వం చేపట్టే నాలుగు సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలు భారీగా దరఖాస్తులు చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజిత,డిసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ గౌస్,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు నిటలక్షాప్ప,నాయకులు నరేందర్ గౌడ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విశ్వ వికాస్ జూనియర్ కళాశాల క్రికెట్ జట్టు ఘన విజయం

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



జద్చర్ల పట్టణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విశ్వ వికాస్ జూనియర్ కాలేజ్ జట్టు విశేష ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది. ఈ టోర్నమెంట్ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి, బౌద్ధిక మరియు శారీరక అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా నిర్వహించబడింది.పట్టణంలోని వివిధ కళాశాలల నుండి అనేక జట్లు పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డాయి. ఫైనల్ మ్యాచ్లో విశ్వ వికాస్ జట్టు, ఐటీఐ కాలేజ్ జట్టు పై అద్భుత ప్రదర్శనతో 54 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఏబీవీపీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ పోటీలు విద్యార్థుల క్రీడా సామర్థ్యాలను వెలికితీయడంతో పాటు, వాటిని మెరుగుపరచే లక్ష్యంతో నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పోటీలను నిర్వహించి యువతకు ప్రోత్సాహం అందిస్తామని పేర్కొన్నారు. విజేత జట్టును అభినందించిన విజయం సాధించిన విశ్వ వికాస్ జూనియర్ కాలేజ్ జట్టును కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, యాజమాన్య సభ్యులు జానకిరాములు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, ఐజాక్, ఉపన్యాసకులు శివశంకర్, రాజారెడ్డి, రాములు, రమేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.ఈ విజయంతో విశ్వ వికాస్ జట్టు తమ క్రీడా ప్రతిభను చాటుకుంది మరియు ఇది విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.




# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చేయడం కోసమే గ్రామ సభలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:చౌడాపూర్

మండల పరిధిలో ని మరికల్ గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలో గురువారం రోజున అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యంతో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటాచారి,ఎంపీవో బద్రు నాయక్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి,గిర్ధవారి లింగప్ప,గ్రామ పెద్దలు నరసింహారెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ పాండురంగయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి సత్యకుమార్,గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్,వ్యవసాయ విస్తరణాధికారి మణికంఠ,జూనియర్ అసిస్టెంట్ రాము,మణికంఠ, టిఎ హన్మన్ సింగ్ నాయకులు కృష్ణాజి,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



# నలపరాజు సహాదేవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్వి అధ్యక్షులు నలపరాజు రమేష్ తండ్రి నలపరాజు సహదేవ ఇటీవల మరణించడంతో సర్వేల్ గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి చిత్ర పటానికి పులమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ వారితో పాటు పిఎసిఎస్ డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధు జాజుల రామకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అవగాహనా ర్యాలీ

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో




జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ పరికె నాగభూషణం ఆధ్వర్యంలో, స్థానిక జడ్ పి ఎహ్ ఎస్ బాయ్స్ %ఒ% గర్ల్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మరియు శంషాబాద్ మండల ఎం ఈ ఓ లక్ష్మన్ నాయక్ సమక్షంలో 1000 మంది విద్యార్థులు పాల్గొని ట్రాఫిక్ రూల్స్ %ఒ% రెగ్యులేషన్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఏసీపీ పరికె నాగభూషణం ప్రసంగం:రోడ్డు భద్రతకు సంబంధించిన నిబంధనలను తెలియజేసే ఈ ర్యాలీ విద్యార్థులలో గొప్ప అవగాహన కలిగించేలా ఉందని అన్నారు.పిల్లలు ట్రాఫిక్ రూల్స్ పాటించడం మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యులకు కూడా వాటిని వివరించి, ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.చిన్నప్పటి నుండే క్రమశిక్షణ కలిగించడం ద్వారా పిల్లలు భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు.ముఖ్య పాత్రధారులు:ఆఈ కార్యక్రమంలో ఆర్జిఐఏ ట్రాఫిక్ సీఐ రాజు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొని, విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలపై వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, వారి ద్వారా కుటుంబాలకి మరియు సమాజానికి రోడ్డు భద్రతా నిబంధనల ప్రాముఖ్యతను తెలియజేయడం.ఈ ర్యాలీ శంషాబాద్ ప్రాంతంలో పెద్దఎత్తున జరగడం గమనార్హం.

# నేడు జరిగే మహా జాబ్ మేళా ను విజయవంతం చేయండి

పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ప్రజా గొంతుక, ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మన్సన్ పల్లిఎక్స్ రోడ్ లో జరిగే మహా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తెలియజేశారు.. నేడు అనగా శుక్రవారం 24వ తేదీన ఉదయం 10:00 కు జరగబోయే మహా జాబ్ మేళాను విజయవంతం చేయాలని సహకార బ్యాంక్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో మహేశ్వరం మండల కేంద్రంలో ఈ యొక్క మహా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది జాబ్ మేళలో ఆసక్తి గల్లా యువతి యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ మహా జాబ్ మేళాలో 20 మల్టీ ఇంటర్నేషనల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలియజేశారు ఐదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు 18 సంవత్సరాల వయసు నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు యువతి యువకులు జాబ్ మేళలో పాల్గొనాలని ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు 18 వేల రూపాయల జీతాల నుండి మొదలుకొని 60 వేల రూపాయల వరకు జీతాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు మహేశ్వరం మండలం ప్రజలతోపాటు అనుబంధ గ్రామాలైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తెలియజేశారు

# ఘనంగా ఆస్ట్రేలియా మిషనరీ హతసాక్షి డాక్టర్ గ్రాహం స్టెయిన్స్ 25 వ వర్ధంతి

భారతదేశం, ఒరిస్సా లో కుస్టురోగులకు ఆయన చేసిన సేవలు మరువలేనివి
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్
ప్రజా గొంతుక న్యూస్,(జనవరి23) సూర్యాపేట:




హుజూర్ నగర్ పట్టణ కేంద్రం హాల్ నందు రెవ. ఉటుకూరి రాజు ఆధ్వర్యంలో ఆస్టేలియా మిషనరీ హతసాక్షి డాక్టర్ గ్రాహం స్టెయిన్స్ 25 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి సేవా కుటుంబం కొరకు రెవ. డా. మీసా దేవసహాయం ప్రత్యేక ప్రార్థన చేయగ రెవ. డా. మేడి పౌల్ ఆశీర్వాదం ఇచ్చారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ గొప్ప దైవజనుని భారత దేశం కోల్పోయిందని గ్రాహం స్టువర్ట్ స్టెయిన్స్ (18 జనవరి 1941 - 23 జనవరి 1999) ఆస్ట్రేలియన్ క్రిస్టియన్ గ్రాహం స్టెయిన్స్ ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌ల్యాండ్‌లోని సన్‌షైన్ కోస్ట్ శివారులోని పామ్‌వుడ్స్‌లో జన్మించాడు . అతను 1965లో మయూర్‌భంజ్‌లోని ఎవాంజెలికల్ మిషనరీ సొసైటీ లో చేరడం ద్వారా మొదటిసారిగా భారతదేశాన్ని సందర్శించాడు, మరియు ఒడిషా రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతంలో పనిచేశాడు, ఇది చురుకైన క్రైస్తవ మిషనరీ శైలిలో సుదీర్ఘ చరిత్ర కలిగి ఉందనీ. అతను 1982లో మయూర్‌భంజ్ లెప్రసీ హోమ్‌ను రిజిస్టర్డ్ సొసైటీగా స్థాపించడంలో సహాయం చేసిన తర్వాత 1983లో బరిపద వద్ద మిషన్ నిర్వహణను చేపట్టాడనీ అక్కడ మారుమూల ప్రాంత వాసులు కుష్ఠ వ్యాధితో ఆనారోగ్యం తో బాధపడుతున్న వారికీ ఎంతో గొప్ప చేశారాని అది ఓర్వలేక మతోన్మాదులు అర్ధరాత్రి.మిషనరీ , ఇతను అతని ఇద్దరు కుమారులు, ఫిలిప్ (10 సంవత్సరాల వయస్సు) మరియు తిమోతి (వయస్సు 6)తో కలిసి భారతదేశంలో ఒడిశా జిల్లా పరిధిలో ఉన్న మయూర్‌భంజ్ మరియు కియోంఝర్ గిరిజన గ్రామాల మధ్య సరిహద్దులో అతను తన కుమారులతో కలిసి కెందుఝర్ గ్రామానికి ప్రయాణిస్తుండగా, రాత్రి బాగా చలి ఉండడంతో కారు ఆపి నిద్రపోగా స్టెయిన్స్ మరియు అతని కుమారులు గాఢనిద్రలో ఉన్న సమయంలో దాదాపు యాభై మంది వ్యక్తులతో కూడిన గుంపు , గొడ్డళ్లు మరియు ఇతర పనిముట్లతో వాహనంపై దాడి చేసి, స్టేషన్ బండికి నిప్పంటించి, వారిని లోపల బంధించి,క్రూరంగా కాల్చివేసారనీ అన్నారు. స్టెయిన్స్ 1965 నుండి ఒడిశాలో "మయూర్‌భంజ్ లెప్రసీ హోమ్" అనే సువార్త మిషనరీ సంస్థలో భాగంగా కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులను చూసుకోవడం దుర్భరమైన పేదరికంలో ఉన్న గిరిజన ప్రజలను చూసుకోవడంలో భాగంగా ఒడిశా లో చురుకుగా పనిచేస్తున్నారనీ అన్నారు. అందుకు 2005లో, ఆమెకు గుర్తింపుగా భారతదేశం యొక్క నాల్గవ అత్యున్నత పౌర గౌరవం పద్మశ్రీ ఇచ్చి భారత ప్రభుత్వం సత్కరించారనీ,2016లో ఆమె సామాజిక న్యాయం కోసం మదర్ థెరిసా మెమోరియల్ అంతర్జాతీయ అవార్డును కూడా అందుకుందనీ అన్నారు. అది మాత్రమే కాకా తన భర్త పిల్లలను హత మార్చిన దుండగులను క్షమించిన గొప్ప మనస్సు ఆమేదని, క్రైస్తవుల ప్రేమ గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమం లో హుజూర్నగర్ పాస్టర్స్ పెలోషిప్ పెద్దలు రెవ. తలకప్పల సుధాకర్, రెవ. అన్నెపక రవికాంత్, రెవ. పెద్దపంగ ఆమోస్, పాస్టర్ పాతకోటి జాషువా, పాస్టర్ కుర్రి ఆశీర్వదం,పాస్టర్ దేవదానం, పాస్టర్ కొండేటి లాజర్ తదితరులు పాల్గొన్నారు

# ,దూర విద్యా విధానంలోఓపెన్ఎస్ఎస్సిమరియుఇంటర్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో


Rc.No.1065/B1/TOSS/2024. Date : 23-01-2025

PRESS NOTE

**Final Opportunity for Admissions to TOSS SSC and Intermediate Courses 2024–25 under Tatkal.**

The Telangana Open School Society (TOSS) is hereby issuing a final admission notification for enrollment in SSC and Intermediate courses for the academic year 2024–25 under the Tatkal scheme, from **27-01-2025, to 29-01 2025**. The Interested applicants/AI coordinators should adhere to the following instructions :

తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ ఎస్ఎస్సి మరియు ఇంటర్ కోర్సుల ప్రత్యేక ప్రవేశాలకు ఈనెల 27 నుండి 29 వరకు షాద్నగర్ లోని ఎయిడెడ్ జియాన్ హైస్కూల్లో ప్రవేశాలు పొందవచ్చని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ జి. సుధాకర్ రెడ్డి తెలిపారు.చదువు మధ్యలో ఆగిపోయిన వారికి ఓపెన్ స్కూల్ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక అవకాశాలు అందిస్తుంది.పదో తరగతి ప్రవేశం:14 సంవత్సరాల వయస్సు పూర్తిచేసిన వారు.బర్త్ సర్టిఫికేట్, పాఠశాల రికార్డ్ సీట్ లేదా టీసీ ఆధారంగా అడ్మిషన్ పొందవచ్చు.ఇంటర్మీడియట్ ప్రవేశం:పదో తరగతి పాసైన వారు లేదా ఇంటర్ ఫెయిల్ అయిన వారు ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చు.ఇష్టమైన ఏ ఐదు సబ్జెక్టులు ఎంచుకోవచ్చు.పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందజేయబడతాయి.ఫెయిల్ అయిన సబ్జెక్టులు పునరావృత పరీక్షల ద్వారా పూర్తి చేసే అవకాశం ఉంటుంది.మహిళలు, వృత్తి రంగంలో ఉన్నవారు, ఉద్యోగస్తులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ పథకం గొప్ప అవకాశాన్ని అందిస్తుంది.ఐటీఐ, డిప్లమా, పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులు కూడా ఇంటర్మీడియట్ పూర్తి చేయవచ్చు.ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ కోర్సులు ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయి.

చిరునామా:ఎయిడెడ్ జియాన్ హైస్కూల్,విజ్ఞాన్ కాలేజ్ వెనుక,గాంధీ నగర్ కాలనీ,షాద్నగర్.సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9966 55 3924.

# ఉపాధి లేక మద్యం, మత్తుకు బానిస అవుతున్నయువత.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ ,జనవరి 23 :**

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని పలు గ్రామాలలో అధిక సంఖ్యలో యువకుల జనాభా ఉంది.ఇందులో చాలామంది విద్యాభ్యాసం మధ్యలో ఆపేసి, కొందరు విద్యాభ్యాసం పూర్తి చేసి మరికొందరు కాలాన్ని వృధా చేస్తూ మద్యం మత్తుకు బానిసవుతున్నారు. శివంపేట మండల కేంద్రంలో ఎలాంటి ఉపాధి అవకాశానికి వీలుగా ఎలాంటి కంపెనీలు లేకపోవడం ఇందుకు గల ముఖ్య కారణం,పరిశ్రమలలో పనిచేసేవారు పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సి కొందరి యువకులు ఉపాధి అవకాశం కోసం వెళ్తున్నారు. ఇందులో భాగంగా వారు 40 నుంచి 50 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి ఉంటుంది ఈ ప్రయాణంలో చాలామంది తీవ్ర గాయాలై కొన్ని సందర్భాల్లో చని పోవడం కూడా జరిగింది. యువకులను పెడదారి పడుతున్నారని తల్లిదండ్రులు మందలించడానికి భయపడుతున్నారు. ఈ మధ్య చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుంటున్నారని వారు ఏమి చేసినా తల్లిదండ్రులు మందలించడం లేదు.... ఇది ఇలా ఉంటే యువకులు ఉపాధి లేక సమయాన్ని వృధా చేస్తుంటే వారి ఇంట్లోని మహిళలు చాలావరకు పట్టణ ప్రాంతాలలో ఉదయం 8 గంటలకే ఆటోలో ఉపాధి కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్తున్నారు... ఇది చాలా రోజుల నుంచి జరుగుతున్న ఏ రాజకీయ నాయకులు శివంపేట మండల కేంద్రంలో ఒక పరిశ్రమ తీసుక రావాడానికి కూడా కృషి చేయడం లేదు... ఎన్నికల సమయంలో పరిశ్రమలు తీసుకువస్తాం యువకులకు, మహిళలకు ఉపాధి ఇప్పిస్తాం అని మాట ఇస్తున్నారు తీరా ఎన్నికలు అయిపోయిన తర్వాత ఎవరు కూడా ఉపాధి గురించి ఆలోచించడం లేదు.ఇప్పటికైనా రాజకీయ నాయకులు యువతను మహిళలను దృష్టిలో ఉంచుకొని ఉపాధి అవకాశాన్ని కలిగిస్తే వారికి చాలా మంచి చేసిన వారు అవుతారనీ చాలామంది అభిప్రాయపడుతున్నారు.కొంతమంది యువకులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉచిత పథకాలు పేరుతో ప్రజలను మభ్య పెట్టడం కంటే ఉపాధి కల్పిస్తే ప్రజల యొక్క జీవన స్థితిగతులు మెరుగుపడతాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# "అంబేద్కర్ అందరివాడే, ఏ ఒక్క వర్గానికి చెందినవారు కాదు"





**కొందుర్గ్ మండలంలో "సంవిధాన్ గౌరవ్ అభియాన్" నిర్వహణ**

**ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో**

బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం కొందుర్గ్ మండలం చిన్న ఉమ్మెంతల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బీజేపీ ఎస్సీ మోర్చ మండలాధ్యక్షుడు కృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ల వెంకటేష్ హాజరయ్యారు.కార్యక్రమం ముఖ్యాంశాలు:బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య మాట్లాడుతూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందినవారు కాదని, ఆయన అందరి వాడని స్పష్టం చేశారు.అంబేద్కర్ గారి రాజ్యాంగ రచన ద్వారా ప్రతీ భారతీయుడు ప్రయోజనాలు పొందుతున్నారని, బీజేపీ ప్రభుత్వం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.దేశానికి నరేంద్ర మోదీ ప్రధాని అయిన తరువాత బడుగు, బలహీన వర్గాల జీవన విధానం మార్పు చెందిందని, కాంగ్రెస్ పార్టీ గతంలో దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుందని విమర్శించారు.యెంకనోళ్ల వెంకటేష్ వ్యాఖ్యలు:కాంగ్రెస్ పార్టీనే డాక్టర్ అంబేద్కర్ గారిని అడుగడునా అవమానం చేసిందని పేర్కొన్నారు.అంబేద్కర్ గారికి రాజ్యాంగ ముసాయిదా కమిటీలో చోటు కల్పించకుండా ప్రయత్నించడమే కాకుండా, పార్లమెంట్‌కు ఎన్నికలు నెగ్గకుండా అడ్డుకున్నట్లు ఆరోపించారు.అంబేద్కర్ చనిపోయిన తరువాత డిల్లీలో ఆయనకు స్మారక స్థూపం ఏర్పాటుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుపడిందని విమర్శలు గుప్పించారు.బీజేపీ చర్యలు:బీజేపీ ప్రభుత్వ హయంలో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ గారి చిత్రాన్ని ఏర్పాటు చేయడం, ఆయనకు భారత రత్న గౌరవాన్ని అందించడం, డిల్లీలోని నివాసాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం వంటి ఘనతలను గుర్తుచేశారు.నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ గారి ఐదు ముఖ్యమైన ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి చేసి, ఆయన ఆశయాలను గౌరవించినట్లు పేర్కొన్నారు.అందరినీ ఆకర్షించిన హాజరు:ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు విట్యాల నరసింహ, మాజీ మండల అధ్యక్షులు బోయ శంకర్, ఫరూఖ్ నగర్ ఎస్సీ మోర్చ అధ్యక్షుడు సంగెం శ్రీకాంత్, షాద్‌నగర్ మున్సిపల్ ఎస్సీ మోర్చ అధ్యక్షుడు గంగాపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.ముఖ్య సందేశం:బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తూ, అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో బీజేపీ కృషిని హైలైట్ చేశారు. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రతి ఒక్కరికి చేరువ చేసే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# నేతాజీ సేవలు మరువలేనివి

/దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చాలా మందిని ప్రేరేపించారని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల నాయకులు నేతాజీ యువజన సంఘం సీనియర్ సభ్యులు పబ్బు రాజు గౌడ్ పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సుబాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారితో పోరాడేందుకు ఆజాద్ హింద్ ఫౌజ్ ను ఏర్పాటు చేశారన్నారు. దేశం కోసం మీరు నాకు రక్తం ఇవ్వండి. నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను అని పిలుపునిచ్చి ఎంతోమందిని తన సైన్యంలో చేర్చుకుని బ్రిటిష్ వారిపై యుద్ధం చేశారన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన కోసం చనిపోవచ్చు, కానీ ఆ ఆలోచన అతని మరణం తర్వాత కూడా చాలామంది జీవితాల్లోకి ప్రవేశించిందని ఈ సందర్భంగా నేతాజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బాబు, బొంతల ఓం ప్రకాష్, తుంగ నర్సిరెడ్డి పబ్బు శ్రీనివాస్ గౌడ్ , ఈడుదుల హరిప్రసాద్ , ముదిగొండ మహేష్ , పిల్లి ఎర్రయ్య , దౌడి యాదగిరి , పటేల్ వెంకట్ రెడ్డి , ఈడుదుల కేశవ్, నెల్లికంటి హరిప్రసాద్ , ఎల్లంకి సురేష్ చారి, ఈడుదుల పరమేష్ , నెల్లికంటి శ్రీకాంత్, బుర్ర శివ కుమార్ , దౌడి రాజేష్ చందుపట్ల సాయి నేత, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

శుక్రవారం 24 జనవరి 2025

# నాలాల అభివృద్ధి పనులపై అధికారులతో పీఏసీ చైర్మన్ సమీక్ష సమావేశం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 23 (ప్రజాగొంతుక):






వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అధికారులను ఆదేశించారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,ఎస్ ఎన్ డి పి అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో రూ.79 కోట్ల 58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలాల విస్తరణ పనులు చేపడుతున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలల విస్తరణ పనులు సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని, ప్రధాన రహదారుల పై పనులు జరుగుతున్న సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,నాల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ డి పి అధికారులు సీఈ కోటేశ్వరరావు, ఏఈ భాస్కర్ రెడ్డి, డీఈలు రాజు, శశిధర్, ఏఈలు వెంకటేష్, మహేందర్ రెడ్డి, యుగంధర్,జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ జికె %+ఖ% దుర్గాప్రసాద్ , ఈఈ కివిఎస్ రాజు, డీఈఈ లు ఆనంద్, దుర్గాప్రసాద్ , విశాలాక్షి, శ్రీదేవి, ఏఈలు ప్రశాంత్,ప్రతాప్, జగదీష్ , రషీద్, సంతోష్ రెడ్డి, సంతోష్, డీఈ స్ట్రీట్ లైట్స్ కవిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఈఎల్ చౌరస్తా గ్యాస్ గోడౌన్ నాల వరకు రూ. 28 కోట్ల 45 లక్షల రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే నాల విస్తరణ నిర్మాణం పనులను, %=జజ% బాక్స్ నిర్మాణం పనులను జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,,ఎస్ ఎన్ డి పి విభాగం సీఈ కోటేశ్వరరావు ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు.

# కాంగ్రెస్ తోనే ప్రభుత్వ పథకాలు సాధ్యం

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా.ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలుగా అందిస్తాం.ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా,పథకాలు నిరంతర ప్రక్రియ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):









వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ దగ్గర ప్రత్యేక అధికారులు తహసీల్దార్ మురళి దర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎంపిఓ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ప్రభుత్వ ప్రత్యేక అధికారులు నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు గ్రామంలో అర్హులైన అభ్యర్థులు గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, రైతు భరోసా,పథకాలు నిరంతర ప్రక్రియ అని సూచించారు.కాబట్టి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు.ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ దరఖాస్తులను పరిశీలించి అర్హులకే ప్రభుత్వ పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ప్రభుత్వం నాలుగు పథకాలను 26 నాడు ప్రవేశ పెట్టె లబ్ది దారుల పేర్లు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, సొసైటీ చైర్మన్ మొగులయ్య, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్,దేవాలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి,జిల్లా నాయకులు గణపురం బచ్చిరెడ్డి,కార్యదర్శి గోపాల్ నాయకులు,స్వామి,శివరాం నాయక్,అంజిలయ్య గౌడ్, వెంకటయ్య గౌడ్,రవీందర్ నాయక్,సాల్విడ్ విఠల్ నాయక్,ప్రభుత్వ ఉన్నత అధికారులు ఎంపీడీఓ,వ్యవసాయ, ఉపాధి హామీ ఉన్నత అధికారులు,ఏపీవో శోభ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మహిళ సంఘాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ గ్రామంలో ఎసిఎఫ్ ఎక్స్-రే క్యాంపు

ప్రజాగొంతుక,చౌడాపూర్:జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారంగా



వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రఫిక్ మరియు డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిఎఫ్ ఎక్స్-రే క్యాంపు ను చౌడాపూర్ మండలంలోని మరికల్ గ్రామంలో గురువారం రోజున నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎ.శ్రీజ మాట్లాడుతూ ఈ క్యాంపులో మొత్తం130 మందికి ఎక్రే తీయడం జరిగింది.అదేవిధంగా 13 మందికి కళ్ళే పరీక్షలు చేయడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సిరెడ్డి,రామ్మోహన్ శర్మ,దామోదర్ రెడ్డి,శివకుమార్,పాండురంగయ్య,సత్య కుమార్, కృష్ణాజి,వెంకటాచారి డిప్యూటీ తాసిల్దారు,బద్రు నాయక్ ఎంపీఓ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి మరియు వైద్య సిబ్బంది శ్రీనివాసులు, విజయ జయశీల,భవాని సింగ్ ,శరభ లింగం, శ్రీనివాసులు, రాజు,పరంజ్యోతి,ఇందిర,విజయ భాస్కర్ ,కృష్ణ, స్వాతి మరియు ఆశా కార్యకర్తలు అంజమ్మ ,ప్రమీల, నిర్మల, భాగ్యమ్మ ,రాజేశ్వరి, మణెమ్మ,మరికల్ పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# న్యూఢిల్లీ గణతంత్ర వేడుకల్లో పాల్గొననున్న శాయంపేట మహిళా పారిశ్రామికవేత్త

సెంట్రల్ మినిస్టర్ల తో ముఖాముఖీ కి దక్కిన అవకాశం.ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (జనవరి 23)



హనుమకొండ జిల్లా శాయంపేట కు చెందిన సాధారణ స్వయం సహాయక సంగం మహిళ దాసరి కల్పన న్యూఢిల్లీ లో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొననుంది.రాష్ట్రం తరపున సేర్ప్ ద్వారా ఎంపికైన ఏకైక మహిళ పారిశ్రామిక వేత్త ఈమె మహిళా సంఘాలలో లోన్ తీసుకొని తాను స్వయం ఉపాధి పొందడం తో పాటు మరో ఆరుగురికి కల్పన ఉపాధి చూపించారు. రాష్ట్రంలో మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగి సెంట్రల్ మినిస్టర్లతో ముఖాముఖి జరపడానికి ఎంపికయ్యారు. వివరాల్లోకి వెళితే శాయంపేట మండల కేంద్రానికి చెందిన దాసరి కల్పన ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నారు.ఈమెకు భర్త, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సరస్వతి స్వయం సహాయక సంగంలో 2001 లో కల్పన సభ్యురాలిగా చేరి కుట్టు మిషన్ ద్వారా లంగాలు, జాకెట్లు కుడుతూ ఉపాధి పొందుతూ తనకుహిందీ భాష కూడా రావడంతో ఉమ్మడి జిల్లా తరపున హనుమకొండ జిల్లా సమాఖ్య తరపున సీ అర్పి ట్రైనింగ్ కి ఎంపికయ్యారు. 2016 లో వంద రోజుల పాటు శిక్షణ తీసుకొని 2017 నుంచి 8 పర్యాయాలు సీ ఆర్పి గా ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఝూర?ండ్ రాష్ట్రాలకు వెళ్లి పని చేశారు 2020 లో నానో ఓవెన్ బాగ్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటుచేసి డ్వాక్రా సంఘాల మహిళల్ని లక్షధికారులను తయారు చేయడమే లక్ష్యంగా " సేర్ప్ లఖ్ పతి దిది"అనే కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆ అవకాశాన్ని కల్పన ఉపయోగించుకున్నారు. శాయంపేట మండల సమాఖ్య తరపున రూ.15 లక్షల లోన్ తీసుకొని శాయంపేటలో 2020 లో నాన్ ఓవెన్ బ్యాగ్ ల తయారీ పరిశ్రమ స్టార్ట్ చేశారు.తను కూడా సొంతంగా మరో రూ.10 లక్షలు పెట్టుబడిగా పెట్టారు. మార్కెటింగ్ విషయానికి వచ్చేసరికి మొదట్లో కొద్దిగా ఇబ్బంది అయినా క్రమ క్రమంగా ఉత్పత్తి పెంచుకుంటూ ప్రస్తుతం ఏడాదికి రూ.1.20 కోట్ల టర్నోవర్ సాధించారు. తనతో పాటు ముగ్గురు మహిళలు, ముగ్గురు పురుషులకు ఉపాధి కల్పిస్తున్నారు.రాష్ట్రం తరపున ఎంపికైన మహిళ పారిశ్రామిక వేత్తదేశ రాజధాని న్యూ ఢిల్లీలోజనవరి 26 న జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం రాష్ట్రం తరపున ఓ మహిళ పాల్గొనే అవకాశం దక్కింది. అయితే ఈ అవకాశం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( సేర్ప్) తరపున మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదిగిన దాసరి కల్పన కు దక్కింది. ఈ విషయాన్ని హనుమకొండ జిల్లా ఐబీ డీపీఎం అనిల్ కుమార్, శాయంపేట ఏపీఎం శ్రీధర్ రెడ్డి ప్రకటించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం తో పాటు పలువురు సెంట్రల్ మినిస్టర్స్ తో ముఖాముఖి కార్యక్రమంలో కల్పన పాల్గొంటారని వారిద్దరూ తెలిపారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి కల్పన దంపతులు గురువారం న్యూ ఢిల్లీకి బయల్దేరి వెళ్ళినట్లుగా చెప్పాచిన్నప్పటి నుంచి చాలా కష్టాలు పడ్డాను. పెళ్లి అయిన కొత్తలో కుట్టు మిషన్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకున్నాను. నా ఇద్దరు కూతుర్లను వదిలేసి సీఆర్పి గా పని చేయడానికి పొరుగు రాష్ట్రాలకు వెళ్ళాను. అక్కడ కనీసం సెల్ ఫోన్ సిగ్నల్స్ ఉండేవి కావు. నా భర్త, పిల్లల్తో కూడా మాట్లాడే అవకాశం దక్కేది కాదు.ఇంతలో లక్ పతి దిది కార్యక్రమం ద్వారా నాకు గొప్ప అవకాశం దక్కింది. నానో ఓవెన్ బ్యాగ్ పరిశ్రమ స్థాపించి దీని ద్వారా వచ్చే ఆదాయం తో నా ఇద్దరు కుతుర్లను ఇంజనీరింగ్ చదివిస్తున్నాను. ఈ పరిశ్రమ నడపడంలో నా భర్త సహకారం మరువలేనిది అని తెలిపింది. ఈ సందర్భంగా పలువురు మహిళలు ఆమెకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాగిజావ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//మంద అశోక్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నేటి నుంచి ఇంటర్ పరీక్షలు వరకు నెలరోజుల పాటు రాగి జావా పంపిణీ చేయనున్నారు.ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అన్నింటిలో ఈ కార్యక్రమాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ సహకారంతో ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులలో చాలామంది రక్తహీనతతో బాధపడుతున్నారని విషయాన్ని గ్రహించిన కలెక్టర్ విద్యార్థులందరికీ రాగిజావ పంపిణీ చేయడానికి అవసరమైన పదార్థాలను సంబంధిత కళాశాలల ప్రిన్సిపల్స్కు అందించారు. స్థానిక బోనకల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులందరికీ రాగిజావ పంపిణీ గురువారం ప్రారంభించారు. విద్యార్థులందరికీ కళాశాల సిబ్బంది రాగిజావను అందించారు. కార్యక్రమానికి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్, ఆర్ జె సి ప్రిన్సిపల్ పద్మావతి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమ గురించి శ్రద్ధ చూపించి, రాగిజావని పంపిణీ ప్రారంభించిన కలెక్టర్ గారికి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు అందరూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను, అనారోగ్యాన్ని నివారించుకోవచ్చు అని తద్వారా రానున్న పబ్లిక్ పరీక్షలకు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఎదుర్కోవచ్చని ప్రిన్సిపల్ నళిని శ్రీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, ఇల్లులు తప్పకుండా ఇవ్వాలి

ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ డి ఎల్. విజయ్ దళపతి




తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం తప్పిదం వల్ల రేషన్ కార్డులు, ఇల్లులు ఇవ్వకపోవడం వల్ల వివిధ గ్రామాలలో నిరుపేదలుగా చాలామంది ఉన్నారు. పది సంవత్సరాల నుండి కొత్తగా పెళ్లిళ్లు అయినవారు పిల్లలు ఉండి సొంత కుటుంబంగా జీవనం పొందుతున్నారు ఇప్పుడున్న తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ప్రజా పాలనలో కుల గణన సర్వేలో అధికారుల ద్వారా వచ్చిన లిస్టులో అర్హులు అయిన పేద ప్రజల పేర్లు లిస్టులో రాక ఆగ్రహానికి గురవుతున్నారు మళ్లీ గ్రామ సభ ద్వారా నిరుపేదలు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం జరిగింది. రేషన్ కార్డులు, ఇల్లులు అర్హత లేకపోయినా వచ్చిన పేర్లు తొలగించి ఇప్పుడైనా అర్హులకు రేషన్ కార్డులు, ఇల్లులు ఇవ్వాల్సిందిగా ఎస్ డి ఎల్ విజయ్ దళపతి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాడు

# ఓణీల అలంకరణ వేడుకల లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మాజీ జడ్పిటిసి బత్తుల అంజి,అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్

ప్రజా గొంతుక జనవరి 23 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండల పరిధిలో గల ముకమామిడి గ్రామంలో జరిగిన బచ్చల సురేష్ కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో మరియు పాత గంగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు వాడే జోగారావు మేనకోడలు సాహితి ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,ములకలపల్లి మండల మాజీ జడ్పిటిసి బత్తుల అంజి,ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కారం సుధీర్ కుమార్ వాడే లక్ష్మి మండల కాంగ్రెస్ నాయకుడు శనగపాటి రవి యూత్ కాంగ్రెస్ పాలకుర్తి సుమిత్ సురభి రాజేష్,చవ్వ ప్రశాంత్ అజిజ్ చంద్రమౌళి కావులూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం ...ఓదెల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా...

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**





ఓదెల మండలంలో గురువారం శానగొండ, ఓదెల, కనగర్తి,పోత్కపల్లి కొలనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైనా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వం తలపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలులో అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతున్నాయని ఎవరి వద్దకు పైరవీలకు వెళ్లవద్దని సంక్షేమ పథకాలు ఎవరికి డబ్బులు ఇచ్చినా తీసుకున్న తాను కచ్చితంగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వర్తిస్తుందని రేషన్ కార్డులు కచ్చితంగా వస్తాయని, పోత్కపల్లిలో త్రాగినీటి సమస్యను తొందర్లోనే తీరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. మండలంలోని అతి ముఖ్య గ్రామమైన కొలనూరుకు తొందర్లోనే సింగిల్ విండో సొసైటీని ఏర్పాటు చేస్తానని మండలాల ఏర్పాటులో భాగంగా సమయం వచ్చినప్పుడు మండలం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా కొలనూరు గ్రామస్తులకు వివరించారు. మండల కేంద్రం ఓదెలలో ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటల వైద్య సదుపాయం కోసం చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిక్కచ్చిగా వ్యవహరిస్తుందని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యాలను ప్రజలు ఖండించాలని సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామ సభకు మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, తాసిల్దారు యాకన్న, ఎంపీడీవో తిరుపతి, ఎంపీఓ షబ్బీర్, భాష భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి,బైరి రవి, చీకట్ల మొండయ్య,ఆకుల మహేందర్, రెడ్డి రజినీకాంత్, రాహుల్,ఢిల్లీ శంకర్, గోపతి సది, బోడగుంట శంకర, అంబాల కొమురయ్య, వంగ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి మండల ప్రభుత్వ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రూరల్ అనిల్ కుమార్





రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ జరగగా ప్రజా పాలన పథకాలలో దరఖాస్తు చేసుకున్నా కొందరికి నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా నూతనంగా రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లులు రాని వారు ఈ ప్రజా పాలన కార్యక్రమంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు సభలో కొంతమంది రైతులు మా సాగులో ఉన్న భూమిని సాగులో లేని భూమిగా అధికారులు చూపెట్టారని ప్రశ్నించగా అధికారులు స్పందించి వాటిని సర్వే చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు , ఉపాధి హామీ కూలీలలో జాబ్ కార్డు ఉండి 23 -24 సంవత్సరానికి వరుసగా 20 రోజులు పని చేసిన భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12000 ఇవ్వడం జరుగుతుందని ఇప్పుడు లిస్టులో వచ్చినవారే కాకుండా మరియు లిస్టులో పేరు లేని వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఉపాధి హామీ ఆఫీసర్ తెలిపారు ప్రజా పాలన కార్యక్రమంలో ఈ పథకాల దరఖాస్తులు మండల కార్యాలయంలో ప్రతిరోజు తీసుకుంటామని అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుష్మ ఆర్ ఐ పద్మయ్య ఏపీవో దివ్యశ్రీ విలేజ్ సెక్రటరీ మహేష్ వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# గ్రామ సభలో ప్రతి ఒక్కరు పాల్గొనగలరు

పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్
ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (జనవరి 23)



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం శాయంపేట గ్రామపంచాయతీలో నిర్వహించబడుతున్న గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రైతు భరోసా వంటి నాలుగు పథకాలకు అర్హులైన ప్రజలందరూ హాజరై మీ యొక్క దరఖాస్తులను ప్రభుత్వ అధికారులకు ఇచ్చి గ్రామసభ లో పాల్గొని కార్యక్రమాన్ని, ఇల్లు లేని నిరుపేదలు ,భూమిలేని వ్యవసాయ కూలీలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అందరూ అర్హులని దరఖాస్తు చేసుకోని గ్రామ సభను విజయవంతం చేయవలసిందిగా రవీందర్ కోరారు.

# జనవరి 26 నుండి 29 వరకు. కేరళ రాష్ట్రంలో అలువ నగరంలో. ఎంసీపీఐయు కేంద్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయండి.

**కేంద్ర కమిటీ సభ్యులు వరి కుప్పల వెంకన్న పిలుపు.**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య ఎం సిపిఐయు కేంద్ర కమిటీ సమావేశాలు జనవరి 26 నుండి 29 వరకు నాలుగు రోజులపాటు కేరళ రాష్ట్రంలోని అలువ నగరంలో జరుగుతున్నట్లు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న తెలిపారు. కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేయడానికి ఈ సమావేశాలు జరుగుతున్నాయని గతంలో కమ్యూనిస్టు పార్టీల ఐక్య వేదిక ఏర్పడటానికి. ఎంసిపిఐయు. ఆర్.ఎం.పి.ఐ కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ.%ఎ.ఎ.ఎ% ఏర్పడి. ఎంసిపిఐయు ఆధ్వర్యంలో నవంబర్ 7వ తారీఖున తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయస్థాయిలో సదస్సు నిర్వహించి దేశంలోని 12 కమ్యూనిస్టు పార్టీల అగ్ర నాయకులను ఆహ్వానించి సదస్సు నిర్వహించడం జరిగిందని వెంకన్న గుర్తు చేశారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యమైతే తప్ప ప్రజలకు ప్రత్యామ్నాయం లేదని .బిజెపి రోజురోజుకు భయపడుతుందని .ఈ తరుణంలో కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావలసిన అవసరం ఎంతైనా ఉందని వెంకన్న తెలిపారు. సమావేశాలకు.%ఎఎజూఅబ%. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి. కామ్రేడ్. మద్ది కాయల అశోక్ ఓంకార్ . తెలంగాణ రాష్ట్ర.%ఎఎజూఅబ% పార్టీ ప్రధాన కార్యదర్శి. కామ్రేడ్. గాదగోని రవి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి .కామ్రేడ్. కాటం నాగభూషణం. దేశములోని 12 రాష్ట్రాల నుండి పార్టీ పోలిటి బ్యూరో సభ్యులు. కేంద్ర కమిటీ సభ్యులు. రాష్ట్ర కార్యదర్శులు. హాజరై జాతీయ. అంతర్జాతీయ. పరిస్థితులపై చర్చించి. భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం జరుగుతుంది వెంకన్న తెలిపారు.

# ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పశువుల కొమ్ములు, మెడకు రేడియం స్టిక్కర్లు...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**



రోడ్డు ప్రమాదాల్లో పశువులు తరచుగా ప్రమాదలకు గురి కావడం అదేవిధంగా వాహనదారులు కూడా ప్రమాదాల జరగకుండా ఈ సమస్య కొంతవరకు పరిష్కారం కోసం రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి పట్టణంలో పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలో తిరుగుతున్న పశువులను వాహనదారులను రోడ్డు ప్రమాదాల బారి నుంచి రక్షించేందుకు వాటి కొమ్ములు, మెడకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...నివాస ప్రాంతాల్లో, రోడ్డు మీద మనుషులు, వాహనాలతోపాటు పశువులు కూడా స్వేచ్ఛగా తిరుగుతూనే ఉంటాయి. పగలైతే ఫర్వాలేదు, రాత్రిళ్లు వాహనదారులకు మరియు పశువులకు ఒకోసారి ప్రాణాల మీదకు తెస్తోంది. పశువులను తప్పించుకోబోయిన వాహనాలకు యాక్సిడెంట్లు అవుతున్నాయి. ఆ ప్రమాదాల్లో వాహనదారులకు, కొన్నిసార్లు పశువులకు కూడా తీవ్ర గాయాలవుతున్నాయి. కావున ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పశువుల మెడలకు చుట్టేటంత రేడియం స్టిక్కర్ లను వీధిలో తిరుగుతున్న పశువుల మెడలో వేయడం జరిగింది అని ఇక రాత్రిళ్లు అవి రోడ్ల మీద తిరిగినా సరే, దూరం నుంచే వాహనదారులకు వాటి ఆనవాలు తెలుస్తుంది కాబట్టి ప్రమాదాలు జరగకుండా ఉండే అవకాశం ఉంటుందని తెలిపారు.

# మండే మాదిగల గుండె చప్పుడే లక్ష డప్పులు వేయ్యి ల గొంతులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు సంకకు డప్పేసుకుని హైదరాబాద్ కు తరలాలని రాగాళ్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపిలుపునిచ్చారు ఎస్సి వర్గీకరణ పోరాటానికి మద్దతుగా వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం కోసం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి బేడా బుడగ జంగల వేషాదరణతో డప్పు దరువులతో ర్యాలీ ని నిర్వహించి సన్నాహక సభ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభ కు దండోరా కళ మండలి జిల్లా అధ్యక్షులు గజావెల్లి ప్రతాప్ చిందు, రాష్ట్ర నాయకులు గట్టగళ్ల సంజీవమాదిగ , ఆధ్వర్యంలో కళాకారులు,పాల్గొని సంఘీభావంగా మాట్లాడారుఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా రాగల్ల ఉపేందర్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వర్తమాన సామాజిక ఉద్యమాల చరిత్రలో మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం కొనసాగిస్తున్న మందకృష్ణ మాదిగ ఉద్యమం చిరస్మరణీయమైనదని అన్నారు, ఎస్సి వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, మూడు దశాబ్దాల పోరాటానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బచ్చన్నపేట మాజీ ఎంపీటీసీ అల్వాల రాధాఎల్లయ్య,బేడ బుడగ జంగం మండల అధ్యక్షుడు సిరిపాటి రాందాస్ , దండోరా కళ మండలి గౌరవ అధ్యక్షులు నేలపోగుల మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ల నర్సయ్య మాదిగ , ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, చుంచు రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు అల్వాల నర్సింగ రావు మాదిగ , జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్,ఆల్వాల రాజు మాదిగ,జిల్లా కంతి చరణ్ మాదిగ ,,అల్వాల అనిల్, అల్వాల విజయ్, అల్వాల అజయ్ సంపత్,కళా నేతలు ముఖ్య సలహాదారు కడారి శ్రీను మాదిగ,గడ్డం రాజు,చింతల సిరి, స్వప్న మాదిగ ,మహిళా అధ్యక్షురాలు కానుగంటి కవిత, దామెర లావణ్య, చైతన్య, పిల్లూట్ల ఉమాపతి, రాజశేఖర్, తదితరులు పాల్గోన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

## రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య తెలిపారు.గురువారం జిల్లా కలెక్టరు ఆదేశాల క్రమం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆర్డిఓ బి. గంగయ్య గురుకులాల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ బి.గంగయ్య మాట్లాడుతూ,తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ ఖమ్మం పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్ లలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు.మన పెద్దపల్లి డివిజన్ పరిధిలోని 11 గురుకులాల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు వచ్చే విధంగా పాఠశాలల్లోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆర్డిఓ తెలిపారు. ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించే విధంగా తహసిల్దారులు పనిచేయాలని సూచించారు.ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు %ట్ట్రిజూం:ౕ/స్త్రఎవ్.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% ను పరిశీలించాలని అన్నారు. గురుకులల్లో ప్రవేశాలకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని, మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో గురుకులాల జిల్లా ఇంఛార్జి అధికారి, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ..

## టాస్క్ కోర్సుల పై యువతకు అవగాహన కల్పించాలి



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లోని ఎంపీడీవో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాస్క్ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్ రీజనల్ సెంటర్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్ లకు శిక్షణ అందించామని, ప్రస్తుతం 3వ బ్యాచ్ కు ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అందించే వివిధ సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక కోర్సులు వివరాలను జిల్లాలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిరుద్యోగ యువత వద్దకు చేరుకొని అవసరమైన కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు టాస్క్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.టాస్క్ సెంటర్ ద్వారా 18 సంవత్సరాల నిండిన యువత శిక్షణ పొందవచ్చని, ఇక్కడ ఇంజనీరింగ్ ఫార్మసీ ,డిగ్రీ, ఐటిఐ ,డిప్లమా వంటి కోర్సులు చదివిన యువతకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, నైపుణ్య శిక్షణను అందించేందుకు ఈ టాస్క్ సెంటర్ ఉపయోగ పడుతుందని,దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజనల్ హెడ్ కం ట్రైనర్ డాక్టర్ టి కౌసల్య బాయ్ , తదితరులు పాల్గొన్నారు.

# నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో

## 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు..



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి బూత్ స్థాయి అధికారి పోలింగ్ స్టేషన్ పరిధిలో నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్ల సన్మానం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామం, వార్డులలో ఓటర్ ప్లేడ్జ్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జనవరి 25న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా స్థాయి జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయస్థాయి ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విజయభేరి



ప్రజాగొంతుక న్యూస్ జనవరి 23, నాగారం.మేడ్చల్ జిల్లా, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షల్లో విజయభేరి చాటారు. పాఠశాల యాజమాన్యం వివరాల మేరకు, జాతీయస్థాయి ఒలంపియాడ్ క్యాట్ లెవెల్ టూ పరీక్ష ఫలితాల్లో నాగారం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల విజయ పరంపర విజయకేతనం చాటి చెప్పారు. జాతీయస్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ క్యాట్ లెవెల్ టు పరీక్ష ఫలితాల్లో శ్రీ చైతన్య పాఠశాల నాగారం బ్రాంచ్ విద్యార్థులు విజయ కేతనం మ్రోగించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుమలత మాట్లాడుతూ.. విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, విద్యార్థులు ప్రతిభను చాటినందుకు చాలా సంతోషకరమని తెలిపారు. యొక్క జాతీయ స్థాయి పరీక్షల్లో 249 విద్యార్థులు పాల్గొనగా అందులో 10 విద్యార్థులు 1000 రూపాయలు నగదు రూపంలో రివార్డు మెడల్ మెరిట్ సర్టిఫికెట్ సాధించారు. అలాగే 102 విద్యార్థులు మెడల్ మెరిట్ సర్టిఫికెట్ సాధించారు, మిగతా విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ను పొందారు. విజయం సాధించిన విద్యార్థులకు ఎంజీఎం సయ్యద్ అలీ, స్కూల్ ప్రిన్సిపాల్ సుమలత, కో ఆర్డినేటర్ రమేష్, అకాడమిక్ డీన్ హేమంత్, సి బ్యాచ్ ఇంచార్జ్ వాసు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ ఇంత ఉన్నతిని, ప్రతిభ సాధించినందుకు చాలా సంతోషకరమని తెలిపారు.

# త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్ ల ప్రారంభోత్సవం...

## పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం జిఓ ను కూడా విడుదల చేయడం జరిగింది. దానిలో భాగంగా నూతన పోలీస్ స్టేషన్ ల ఏర్పాటు కు భవనాలు, స్థలాలు గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ,పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్బంగా సీపీ మాట్లాడుతూ..పెద్దపల్లి మహిళ పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్ లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం బంధంపల్లి లో ప్రాథమిక పాఠశాల భవనం ప్రతిపదించడం జరిగింది, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడు పోలీస్ స్టేషన్ కొనసాగుతున్న భవనం అదేవిదంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత ఎం. ఆర్ వో కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అట్టి భవనాలు పోలీస్ స్టేషన్ లకు అనుగుణంగా మార్పులు చేస్తూ, పునరుద్దరణ పనులు చేయడం జరుగుతుంది దానికి సంబందించి పనులు పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు ఆదేశాలు జారీ చేయడం కోసం జరిగింది అని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ లు లక్ష్మణ్ రావు, జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్, సుల్తానాబాద్ ఎస్ఐ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.